1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | అక్టోబర్ 03, 2023 | www.navatelangana.com

సీపీఐ(ఎం) నాయకులు వెంకయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు పైళ్ల వెంకయ్య (73) అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాష్‌రావు, గీత కార్మిక సంఘం నాయకులు కొప్పుల అంజయ్య, నాయకులు మర్రి బక్కయ్య, పైల లింగయ్య, దోరేపల్లి ఎల్లయ్య, అంతటి వెంకటయ్య, ఐటిపాముల ధర్మపురి ఉన్నారు.

'విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ

నిబంధనలకు వ్యతిరేకంగా సెలవు దినాల్లో తరగతులు నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు మూడవత్ జగన్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అయా పాఠశాలల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగా నిబంధనలను తుంగలో తొక్కి ప్రయివేటు విద్యాసంస్థలు తమ ఇష్టానుసారంగా పాఠశాలలు నడుపుతున్న కూడా విద్యాధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నారన్నారు. విద్యార్థులను బట్టి సదువులకు పరిమితం చేస్తూ నిత్యం పుస్తకాలకే పరిమితం చేస్తున్నారన్నారని తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో శెలువుదినాల్లో పాఠశాల నడుపుతున్న యజమానియంపై చర్యలు తీసుకొని గుర్తింపును రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్, కిరణ్, నగేష్, సైదులు, తరుణ్, రవి, ప్రసన్న, నాగ, పుష్ప, మౌనిక పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

- అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో సోమవారం పలు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన ఐటీ మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రాలు ఇవ్వడానికి వెళ్తున్న అంగన్వాడీ, ఆశకార్యకర్తలు, మధ్యాహ్నం భోజనం కార్మికులను అక్రమ అరెస్టులు చేయడాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. గాంధీ జయంతి సందర్భంగా శాంతియుతంగా మెమొరండం తీసుకుంటామని చెప్పి ఒక దగ్గర బృందం నిలబడితే ముందస్తు చర్యల్లో భాగంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. సలీంతో పాటు అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజనం కార్మికులను దీక్ష శిబిరం దగ్గర అదుపులోకి తీసుకోవడాన్ని తప్పుపట్టారు. ప్రభుత్వం శాంతియుతంగా సమ్మెలు చేస్తున్న చర్చలు జరుపుకుంటా కాలయాపన చేస్తూందని విమర్శించారు. పరిష్కరిస్తామని గతంలో రాష్ట్ర ప్రభుత్వం హామీ సమస్యలను ఇచ్చిందని గుర్తు చేశారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరారు. అరెస్ట్ అయిన వారిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.సలీం, నారబోయిన శీను, కానుగు లింగస్వామి, పోలగోని యాదమ్మ విజయ, దుర్గ, వెంకటమ్మ, నిర్మల, రాజేశ్వరి, వసంత, రుద్రమ్మ, తదితరులు ఉన్నారని తెలిపారు.

మిర్యాలగూడ అభివృద్ధి పనులకు నల్లగొండ నుంచే శంకుస్థాపన



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గనికి సంబందించిన పలు అభివృద్ధి పనులకు సోమవారం మంత్రి కేటీఆర్ నల్గొండ నుంచే ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. మిర్యాలగూడ పరిధిలో పలు అభివృద్ధి పనులను మంత్రి స్వయంగా ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ బిజి షెడ్యూల్ కారణంగా స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు వినతి మేరకు నల్లగొండ ఐటీ హబ్ ప్రారంభ కార్యక్రమం వద్ద నుంచే ప్రారంభిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

అభివృద్ధి పనులు ఇలా....

రూ. 5.50 కొట్లతో హిందూ స్మశానవాటిక, రూ. 9.80 కోట్లతో కేసీఆర్ కాళాభారతి, రూ. 3.50 కోట్లతో నిర్మించిన అంబేద్కర్, సంత్ సేవాలాల్, జ్యోతి రావు పూలే భవన్‌లు రూ. 21కోట్ల తో రాజీవ్ చౌక్ నుండి నల్గొండ వై జంక్షన్ వరకు తడకమళ్ల రోడ్డు వరకు బిటి రోడ్డను ప్రారంభోత్సవం చేశారు. రూ. 173 కోట్ల తో అమృత్ 2.0 మిషన్ భగీరథ నీటి సరఫరా పథకం, రూ. 93.40 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రూ. 5 కోట్లతో లింక్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మొత్తంగా రూ. 311.27 కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మున్సిపల్ ఛైర్మెన్ తిరునగర్ భార్గవ్, వైస్ ఛైర్మెన్ కుర్ర విష్ణు, రైతు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధికారులు నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ం

బ్లాక్ డేను జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు

బండ శ్రీశైలం



నవతెలంగాణ-మునుగోడు

లాఖింపూర్ కేరిలో రైతులు, విలేకరి మరణానికి కారణమైన అజయ్‌కుమార్ మిశ్రాను మంత్రి వర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ నేడు దేశవ్యాప్తంగా నిర్వహించే బ్లాక్ డేను రైతులు, విలేకరు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం కోరారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. రైతాంగ సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచాలన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యల భరత్, సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల నాయకులు యాసరాని శ్రీను, వేముల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుని ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



రాష్ట్ర ఐటీ ,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా పర్యటన సందర్భంగా సోమవారం చిట్యాల పోలీసులు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్‌ను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన పథకం సమ్మెలు జరుగుతున్న సందర్భంగా, మంత్రులు పర్యటన చేస్తున్న ప్రతిసారి రాత్రిపూట అరెస్టులు చేస్తూ ఇబ్బందులకు గురి చేయడాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ పక్షాన ఖండిస్తున్నామన్నారు.

అక్రమ అరెస్టులకు ఖండన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండలో పలు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ని కలవడానికి వెళ్తున్న కార్మికులను సీఐటీయూ నాయకులను అక్రమ అరెస్టులను చేయడాన్ని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే జీఓ 58 కింద మిర్యాలగూడ నియోజకవర్గం నందు 460 మంది పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలను సోమవారం పట్టణంలోని షాబునగర్లోగల ఏఆర్ సి గార్డెన్స్‌లో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అద్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ పత్తిపాటి నవాబ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పులి జగదీష్, కౌన్సిలర్లు బంటు రమేశ్, పశ్య శ్రీనివాస్‌రెడ్డి, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ఐల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ట్రాస్మా నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రాస్మా) నార్కట్‌పల్లి మండల నూతన కమిటీని ప్రైవేట్ పాఠశాల నిర్వాహకులు సోమవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా బీపంగి అశోక్, ప్రధాన కార్యదర్శి కంబంపాటి అంజయ్య, కోశాధికారి కొప్పు వాణి లింగస్వామి, కోఆర్డినేటర్ జవహర్ ఎన్నికయ్యారు. వారితో ట్రాస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల సమస్యల పరిష్కారానికై నిరంతరం ట్రస్మా పోరాటం చేస్తుందని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా ప్రమాణాలను పెంచుతూ, ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు పుచ్చకాయల వెంకరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి. రావు, కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, ట్రస్మా నల్గొండ టౌన్ అధ్యక్షులు ఎం.డి. అజీజ్, చండూరు మండల అధ్యక్షులు గొట్టిపర్తి చంద్రశేఖర్, తిరుమలరెడ్డి, అరుల్ రాజ్, జహంగీర్, రాములు, శ్రీనివాసరెడ్డి, ముద్దం నరసింహ గౌడ్, నరసింహ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-మిర్యాలగూడ

క్రీడలు శారీరిక, మానసిక వికాసానికి దోహదపడతాయని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని శ్రీనివాసనగర్‌లో మహాత్మా జ్యోతిబాపూలే వెనకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్-14 అండర్-19 బాలికల క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాక, ఒలంపిక్ క్రీడ పతాక ఆవిష్కరణ గావించి క్రీడాజ్యోతి వెలిగించి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ షకీనా, మండల విద్యాధికారి బాలాజీనాయక్, శ్రీనివాస్ నగర్ గ్రామ సర్పంచ్ వెంకటరమణ చౌదరి, ప్రిన్సిపల్స్ నరసింహారెడ్డి, జనార్దన్‌రెడ్డి, కత్తుల శంకర్, ఎంపీటీసీ బాలు తదితరులు పాల్గొన్నారు.

దళితుల హక్కుల సాధనే లక్ష్యం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ కలెక్టరేట్

దళితుల హక్కుల సాధనే లక్ష్యంగా కేవీపీఎస్ ఏర్పడిందని, గత పోరాటాల విజయాలను ఆదర్శంగా తీసుకుని దళితుల అభివృద్ధికి మరెన్నో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిద్దామని కుల విక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. ఆదివారం కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లగొండ పట్టణ కేంద్రం గొల్లగూడా బండమీద కేవీపీఎస్ జెండాను నాగార్జున ఆవిష్కరించి మాట్లాడారు. భూమి, నీరు, సంపద, బడ్జెట్, అభివృద్ధిలో వాటా దక్కక కడుపేదలుగానే ఉన్నారనీ విద్య వైద్యం, ఉద్యోగం, ఉపాధి అందని ద్రాక్ష లాగా మారాయని, దళితుల సామాజిక ఆర్థిక సమానత్వం సాధనకై కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ 1998 అక్టోబర్ 2న



చిట్యాలటౌన్

ఏర్పడిందనీ వివరించారు. గతంలో నిర్వహించిన ఉద్యమాలను గుణపాటాలను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె, నరసింహ, సహాయ కార్యదర్శి బొల్లు రవీంద్రకుమార్, జిల్లా కమిటీ సభ్యులు కోట సైదులు, బచ్చనకూరి రాధాకృష్ణ, ,చింత ఎల్లేష్ , కత్తుల వెంకట్ , డి. రాజు ,పెంటయ్య, గోవర్ధన్, కత్తుల వెంకన్న, చింతకింది ఎల్లయ్య, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

హాలియా : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో జండా ఆవిష్కరణ నిర్వహించి వారోత్సవాలను జరపాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. సోమవారం హాలియాలోని సంఘం కార్యాలయంలో కేవీపీఎస్ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగార్జున, దోరెపల్లి మల్లయ్య, వింజమూరు శివ, కందుకూరి కోటేష్, పేర్ల బాలు, కోరే రమేష్, చిన్న కొమ్ము

జీవన్, కొండేటి సామంతు,కొండేటి సైదులు, బాసిపాక సైదులు, బసిపాక కరుణాకర్, ఇంజమూరి పుల్లయ్య, చందు, ఇరుగంటి కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : సామాజిక ఉద్యమాల సారథి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) 25వ వార్షికోత్సవ ఆవిర్భావ వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ పిలుపునిచ్చారు. చిట్యాల మండల కేంద్రంలో సోమవారం కేవీపీఎస్ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం రాజు, మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు నర్సింహా, సిరిపంగి యాదయ్య, జిట్ట స్వామి, గుడిసె లక్ష్మీనారాయణ, కురుపటి



హాలియా

లింగయ్య, జీ.సురేష్, బాకీ అండాలు , మేడి శోభ,పాల వరలక్ష్మి, మణీలా, యాదమ్మ, ఇందిరా, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంటెపాక కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వంగూరి వెంకన్న, వంటేపాక నాగార్జున, మాచర్ల శంకర్, కే.సత్యం, వై.అంజయ్య, మధు, మాచర్ల వెంకన్న, పీ.పరమేష్, ఎం.బక్కయ్య, ఏ.ప్రవీణ్ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, బంటు వెంకటేశ్వలు కోరారు. అంగన్వాడీల సమ్మె సోమవారం 22 రోజుకి చేరింది. సమ్మె నేపథ్యంలో మహాత్మా గాంధీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బొందు పార్వతి, మల్లీశ్వరి, ప్రమీల, అరుణ, స్వరాజ్యం లక్ష్మీ, సైదా,రాశిధ, రాణి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : గత తొమ్మిది సంవత్సరాలుగా అంగన్వాడీ సమస్యలు పరిష్కరించని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలవేళ అంగన్వాడీల ఓట్లను వేసుకునేందుకు అంగన్వాడీ కార్యకర్తలకు మాయ మాటలు చెప్పేందుకు కేసీఆర్ మాయలపకీరు మాటలను నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి అన్నారు. మునుగోడు మండల కేంద్రంలో సిడిపిఓ కార్యాలయం ముందు తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన నిర్వాదిక దీక్ష సోమవారానికి 22వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురిగి నరసింహ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి , మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్ , సీనియర్ నాయకులు నన్నూరు విష్ణువర్ధన్‌రెడ్డి, కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : అంగన్వాడీ టీచర్లు, హాయాలు 22వ సమ్మెలో భాగంగా సోమవారం గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీకి అంగన్వాడి టీచర్ల ఆయాల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మీద గాంధీ మహాత్మునికి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న సిఐటియు నాయకులు బోట్ల శివ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూసీ ధనుంజయ,కేదారి, జగదీశ్వర,సునీత, విజయనిర్మల,శోభ, పార్వతమ్మ,తార,హైమావతి, పద్మ, కళ్యాణి, అనూష తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : అంగన్వాడి సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా అధికారుల ప్రజాప్రతినిధుల మనసు మార్చే విధంగా చేయాలని కోరుతూ సోమవారం మహాత్మా గాంధీ జయంతి



నార్కట్‌పల్లి


పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి అంగన్వాడి సిబ్బంది సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్నతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బయన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది లక్ష్మి నూనె యాదమ్మ, సైదమ్మ, వేముల లక్ష్మి, విజయ, ప్రజ్ఞాపురం ఉమా పాల్గొన్నారు.

దేవరకొండ : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి కోరారు. దేవరకొండలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక, తిప్పర్తి మమత, శంతబాయి, పరిమళ, ప్రమీల, మంగ, సత్యవాణి, భవాని, నాగమణి, స్వప్న, లావణ్య, పద్మ, జంగమ్మా, సునిత, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : అంగన్వాడి ఉద్యోగులకు కష్టానికి తగ్గ జీతం ఇవ్వాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలో గత 24 రోజులుగా అంగన్వాడిని సిబ్బంది చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని వారికి మద్య తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వి. వేమన్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డి, సిరాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, ఎంపీటీసీలు జగన్ నాయక్, రాజు నాయక్, సుధాకర్, బక్కలయ్య, ఖదీర్, సేవ, అంగడి వాడి టీచర్స్, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను ఏరియర్స్‌తో సహా చెల్లించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే ఖాతాలో జమా చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె సోమవారం ఐదో రోజు చేరుకుంది ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి మధ్యాహ్న భోజన కార్మికులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్నతో కలిసివినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పుల్లెంల లలిత, సునీత, అండాలు, జుబేరా తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని నిర్వహిస్తున్న సమ్మెను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో వేతనం పెంచుతున్నట్లు ప్రకటించిన దగ్గర నుండి జీవో ఎంఎస్ 8 ప్రకారం ఏరియర్స్‌తో సహా చెల్లించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు మేడి హంస, ఆవుల అనసూయమ్మ, నోముల విజయ ,అంతటి పద్మ, గాదే జయమ్మ, జిట్ట మల్లమ్మ, అవిశెట్టి సత్తమ్మ ధనమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమ్మెను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో 5వ రోజు గాంధీ విగ్రహం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, సిఐటియు మండల కన్వీనర్ జేరిపోతుల ధనంజయ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంజి కృష్ణయ్య మండల అధ్యక్షుడు,మండల కార్యదర్శి ముత్యవాని,పల్లె కవిత,సీత యాదమ్మ, కవులమ్మ, రావులమ్మ,సుగుణమ్మ,ఇరిగి యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో స్థానిక సాగర్ రోడ్‌లోని మహాత్మ గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి స్వర్ణ, ఎస్‌కే. తెహెరా, ఎన్.మంగతాయ్, నాగలక్ష్మి, జ్యోతి, రాజేశ్వరి, గోపిక, సరిత, రజిత, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : తమ సమస్యలు పరిష్కరించే బుద్ధి పాలకులకు కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలో ఆశా వర్కర్ల సమ్మె 8వ రోజుకు చేరుకున్న సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహాత్మా గాంధీ చిత్ర పటానికి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ దయానంద మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ నాయకులు జయమ్మ , ఇందిరా, పద్మ శ్రీలక్ష్మి, శారద, కళమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మద్దతు..తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తలు



దేవరకొండ

దామరచర్ల తాసిల్దార్ కార్యాలయం ఎనిమిది రోజులుగా చేస్తున్న నిరసన దీక్షల కు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ మద్దతును ప్రకటించింది. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి సెల్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్, సద్దాం, వెంకటేశ్వర్లు, శివ చరణ్,ఖాదర్ పాల్గొన్నారు.

మర్రిగూడ : తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తుందని సోమవారం గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు 22వ రోజు అంగన్వాడీ ఉద్యోగులు,8వ రోజు ఆశా వర్కర్లు సమ్మె నిర్వహిస్తూ సమ్మెలో భాగంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి కి కనువిప్పు కలగి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు.సమ్మెకు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగుల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ శోభ, రజిత,శోభారాణి, సువర్ణ, విగ్నేశ్వరి, అనంతలక్ష్మి, లక్ష్మి, అరుణ, ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ ,జంపాల వసంత, అరుణ, పద్మ, సునీత, జయమ్మ, కలమ్మ, సైదాబీ, విజయమ్మ, తదితరులు, పాల్గొన్నారు.

దేవరకొండ : రాష్ట్ర వ్యాప్త ఆశా వర్కర్ల సమ్మెలో భాగంగా 8 వ సోమవారం గాంధీ జయంతి సందర్భంగా వేతనాలు పెంచాలని మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు శైలు, కళావతి ,అలివేలు, వెంకటమ్మ ,జయమ్మ మల్లేశ్వరి ,కారుణ ,అలివేలు ,లలిత, పద్మ , శారద ,జ్యోతి ,లలిత , విమల ,రాణి ,బాలమని, యాదమ్మ ,తేజస్వి పార్వతి ,ధనమ్మ ,చంద్రకళ, పుష్పలత, జ్యోతి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : తమ కనీస వేతనాలు సాధన కోసం గత ఎనిమిది రోజులుగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె



మిర్యాలగూడ

కొనసాగిస్తున్న నాంపల్లి మండల ఆశా వర్కర్లు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ (సిఐటియు) మండల శాఖ అధ్యక్షురాలు రమావత్ కవిత, ఉపాధ్యక్షురాలు ఎడుళ్ల కవిత, ప్రధాన కార్యదర్శి మెగావత్ కవిత, సునీత, జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, మమత, జ్యోతి, యాదమ్మ, శోభ, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు

నవతెలంగాణ-చిలుకూరు

గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి మండల ప్రజా పరిషత్ నిధులనుండి రూ.5 లక్షల ఇస్తున్నట్టు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ అంబాల వెంకటేశ్వర్లుకు రూ.5 లక్షల చెక్కును అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య,జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు, మండల కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె జానిమియా, రైతుసమన్వయ సమితి మండలఅధ్యక్షులు దొడ్డ సురేష్, సర్పంచ్ కొడారు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆశావర్కర్స్ డిమాండ్లను నెరవేర్చాలి

నవతెలంగాణ-మునగాల

ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు డిమాండ్ చేశారు. సోమవారం ఆశావర్కర్ల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు.వారికి నెలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని కోరారు. పీఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాదబీమా కింద రూ.5లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలో భాగంగా సోమవారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు సయ్యద్ "రన్ మియా,లచ్చీరాం, శాంత కుమారి,గోవిందమ్మ, సాలమ్మ, సత్యవతి, కొమ్ము పద్మ,పిల్లిలక్ష్మీ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.


పెన్‌పహాడ్‌లో...

కోదాడరూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు డిమాండ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో సీఐటీయూఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు గీత, అన్నపూర్ణమ్మ, తిరుపమ్మ, వెంకటరమణ, సైదమ్మ,భారతమ్మ,కుసుమ, బుజ్జి,సైదమ్మ,నాగమణి, ధనమ్మ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలకేంద్రంలోని గాంధీవిగ్రహానికి మధ్యాహ్న భోజన కార్మికులు మహాత్మా మా జీతం రూ. వెయ్యి మాత్రమేనని, తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు చెరుకుపల్లి ధనలక్ష్మి, షేక్ అమ్మాని, శ్రావణి, వెంకటలక్ష్మి, భారతి, సుజాత, ధనమ్మ,నాగమ్మ, జ్యోతి, మాధవి, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



చావో.. రేవో తేల్చుకుంటాం

నవతెలంగాణ-చివ్వెంల

వికలాంగుల రాజకీయ రిజర్వేషన్ సాధనకై రాజకీయ పార్టీలతో చావో రేవో తేల్చుకుంటామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడించారు. మండలంలోని గుంపుల గ్రామంలో గాంధీజయంతి రోజున రాజకీయ రిజర్వేషన్ సాధనకై 24 గంటల పాటు ఆమరణ నిరాహార దీక్షల్లో కూర్చుని మాట్లాడారు.76 ఏండ్ల స్వాతంత్ర్య భారతావనిలో రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల సమాజానికి అన్ని రాజకీయ పార్టీలు వికలాంగుల జనాభా ప్రాతిపదికన పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు ముందుకు రావాలన్నారు.ఆ క్రమంలో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ అన్ని రాజకీయ పార్టీలు వికలాంగులకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని కోరారు.వికలాంగుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలతో డిక్లరేషన్లు ప్రకటిస్తున్న రాజకీయ పార్టీలు వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక డిక్లరేషన్లు ప్రకటించేందుకు ముందుకు రావాలన్నారు. త్వరలోనే ఆంధ్ర రాష్ట్ర సాధకుడు పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో మరో మారు వరంగల్ కేంద్రంగా ఆమరణ దీక్షకు దిగేందుకు సిద్ధమవుతున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కొల్లూరి ఈదయ్య బాబు, పేర్లసోమయ్య, మున్న మధుయాదవ్, గోగులశేఖర్‌రెడ్డి, గోపిరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డి, ఆరూరిబాబు, బండారు నాగరాజు, గుమ్మడవెల్లి ఆంజనేయులు, అలవాల రమేష్, మద్దెల గోపయ్య, చక్కని నరసమ్మ, జక్కలి నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.



గౌడ సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మద్దిరాల

గౌడ జన హక్కుల పోరాట సమితి మద్దిరాల మండల కమిటీ బాడీని మండల అధ్యక్షుడు కన్న వీరన్న గౌడ్,జిల్లా కోశాధికారి తోనుకునూరి అశోక్ గౌడ్, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు గుండ్ల నాగేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా మశ్శారపు కృష్ణగౌడ్,ఉపాధ్యక్షులుగా మోడం వెంకన్నగౌడ్,తాల్లపెళ్ళి చంద్రమౌళిగౌడ్,ప్రధాన కార్యదర్శిగా రేసువెంకన్నగౌడ్,సంయుక్త కార్యదర్శిగా తాందారి ప్రతాప్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు, కన్న వీరన్నగౌడ్ మాట్లాడుతూ ఈనెల 4న సూర్యాపేటలోని పబ్లిక్ క్లబ్ మీటింగ్ కు అధిక సంఖ్యలో గౌడకులస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తీగల వెంకన్నగౌడ్, చామకూరి రామచంద్రుగౌడ్,చామకూరి మల్లయ్య గౌడ్,మశ్శారపు కాషయ్యగౌడ్, ఉపేందర్‌గౌడ్, చంద్రయ్యగౌడ్, రమేష్‌గౌడ్,వెంకన్నగౌడ్,శివగౌడ్,నారాయణగౌడ్,తదితరులు పాల్గొన్నారు.



అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవతెలంగాణ-కోదాడరూరల్

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచలేరని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు,సీపీఐ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మేకల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంకు కేటీఆర్ వస్తున్న సందర్భంగా పట్టణంలో సీపీఐ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మేకల శ్రీనివాసరావు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, వికలాంగుల సంఘం నాయకులు రామారావును ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ఉద్యమాలని అణిచివేయాలని చూస్తే చూస్తు ఉరుకునేది లేదని హెచ్చరించారు.

ఆరు గ్యారెంటి పథకాలను అమలు చేస్తాం

- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతిఒక్కరూ సాధించాలన్నారు. అనంతరం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన ఆరు సంక్షేమ పథకాల మేనిఫెస్టో బ్రోచర్లను పట్టణంలో వివిధ దుకాణాలలో మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంలో ఈ ఆరు సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు.అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ఆరు పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.బడుగు, బలహీన ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు.రేపు జరగబోయే ఎన్నికలలో 70 సీట్లు గెలుచుకొని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలందరూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పారా సీతయ్య, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ గంధం యాదగిరి,కర్రీ సుబ్బారావు, పిడతల శ్రీనివాస్, కాంపాటి శ్రీనివాస్, లాయర్ కొండల్‌రెడ్డి, రజనీకాంత్, బాగ్దాద్,పాలూరి, బాల్‌రెడ్డి, సైదానాయక్, గరిన శ్రీధర్, బాబా, బసవయ్య, పుల్లయ్య, బాయ్‌జాన్, సంజయ్, గురుమూర్తి ,సుధాకర్,అలీ, సాయి,తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి


చింతలపాలెంలో..

చింతలపాలెం : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు.మండలపరిధిలోని నక్కగూడెం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాటాల్లాడారు.ఇంకో 50, 60 రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 50 వేల మెజార్టీతో తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. పులిచింతల పునరావాస కేంద్రాలు తమప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు.మండలంలో రోడ్లు, లిఫ్టులు, ఇందిరమ్మ ఇళ్లు, మరెన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు.బీఆర్ఎస్ ఏకపక్షంగా నడుస్తున్నదని, ఆ పార్టీ నేతలు చేసే అభివృద్ధి నచ్చక నక్కగూడెం మాజీ ఎంపీపీ భూక్యా జామా, ప్రస్తుత రైతు సమన్వయ కమిటీ మండలకో ఆర్డినేటర్ భూక్యా చోక్లానాయక్ వారి అనుచరులతో కాంగ్రెస్‌లో చేరారన్నారు.కిష్టాపురం గ్రామం నుండి షేక్ దాదా బుడే వారి అనుచరులు సుమారు 100 మందితో చేరారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, పుల్లారెడ్డి, కార్తీక్, సురేందర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆబా కార్డులు తీసుకోవాలి

- అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి కల్యాణ్ చక్రవర్తి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భవ కార్డులు తీసుకోవాలి అని డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు.సోమవారం పట్టణంలోని గాంధీనగర్‌లో జరిగిన ఆయుష్మాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆబా కార్డులు ప్రతిఒక్కరూ ఆరోగ్య కార్యకర్తల వద్ద పొందొచ్చన్నారు. ఉచిత రూ.5 లక్షల ఇన్సూరెన్స్ ఈ కార్డు ద్వారా అందుతుందన్నారు. బీపీ,షుగర్ వ్యాధిగ్రస్తులకు నెల



రోజులపాటు మందులు ఒకేసారి ప్రభుత్వాస్పత్రిలో అందిస్తున్నామని తెలిపారు.ఆరోగ్య కార్యకర్తల వద్ద నెలకు సరిపడా మందులు పొందవచ్చని పేర్కొన్నారు.30 ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరూ బీపీ,షుగర్ పరీక్షలు చేయించుకోవాలని, క్యాన్సర్ నిర్ధారణపరీక్షలు కూడా చేయించుకోవడం మంచి దన్నారు.ఈనెల 2న జిల్లావ్యాప్తంగా 122 పల్లె దవఖానాల ఆధ్వర్యంలో ప్రత్యేక ఆయుష్మాన్ సభలు జరిపామన్నారు.ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి మరింత చేరవేయాలని వైద్యాధికారులను, ఆరోగ్య కార్యకర్తలను ఆశా కార్యకర్తలను కోరారు. మానసిక సమస్యలు ఉన్నవారు 14416 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఉచిత సలహాలు పొందొచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సురేంద్ర, లింగయ్య, వీరలక్ష్మి, మంగ, ఆశా కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలు,ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జాతిపిత, మహాత్మాగాంధీ ఆశయాలు, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.సోమవారం మహాత్మాగాంధీ 154 వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్యగ్రహమే ఆయుధంగా అహింస, శాంతి మార్గములో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహనీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు.వారు చూపిన మార్గంలో పయనించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ప్లానింగ్ అధికారి జి .వెంకటేశ్వర్లు,డీటీడీఓ శంకర్, జిల్లా సర్వే అధికారి ఎం.నాగేందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్‌రెడ్డి, కలెక్టరేట్ యూడీసీ రంజిత్‌రెడ్డి,జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

కోదాడరూరల్: పట్టణ, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, బస్టాండ్ సెంటర్లోని గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి ఆధ్వర్యంలో గాంధీజయంతి నిర్వహించారు. పబ్లిక్ క్లబ్‌లు మహాత్మాగాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు క్లబ్ సెక్రెటరీ రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను పట్టణంలోని పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో



ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని గాంధీ పార్కులో వున్న గాంధీ విగ్రహం వద్ద టిడిపి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఓరుగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన తెలిపారు.మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక భాషా నిలయం, గ్రంథాలయం ఆవరణలో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

విజయ్‌కుమార్ పోరాట పటిమ చిరస్మరణీయం



నవతెలంగాణ-కోదాడరూరల్

ఉద్యమంలో వక్కవంతుల విజయ్ కుమార్ పోరాట పాటిమ చరస్మరణీయమని వక్తలు తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు,తెలంగాణ ఉద్యమకారులు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని శ్రీ సీతారామ ఫంక్షన్‌హాల్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున అధ్యక్షతన జరిగిన వక్కవంతుల విజయకుమార్ సంతాప సభలో వారుమాట్లాడారు.మునగాల పరగణాలో గల కొక్కిరేణి, వెలిదండ గ్రామంలో జన్మించి గ్రామం నుండి కుటుంబం నుండి ఉద్యమ స్ఫూర్తిని బాల్యం నుండే పుణికిపుచ్చుకున్న విజయ్‌కుమార్ కడవరకు కొనసాగించారన్నారు.నాడు కేసీఆర్ పిలుపుతో ఆంధ్రా సంస్కృతికి అతి చేరువలో ఉన్న కోదాడలో జైతెలంగాణ అంటూ తెలంగాణవాదాన్ని ఒక్కడే భుజాన వేసుకుని అనేక ఆందోళనలో పాల్గొని తెలంగాణ వచ్చేవరకు పోరాడిన వ్యక్తి అని కొనియాడారు.విద్యార్థి ఉద్యమాలకు కేంద్ర బిందు వైన కేఆర్‌ఆర్ కళాశాలలో ఉన్నత విద్యలు చదువుతూ చైతన్యవంతమైన విద్యార్థి సంఘంలో నాయకుని విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేసిన పోరాట యోధుడు విజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ సాగర్ వరకు చేపట్టిన పాదయాత్రలో కేసీఆర్ వెంట నడిచి కేసీఆర్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగిన తెలంగాణ ఉద్యమకారునిగా పేరుగాంచారన్నారు.మరో తెలంగాణ ఉద్యమకారులు మంత్రి జగదీశ్‌రెడ్డి క్లాస్‌మేట్‌గా ఉండి విద్యార్థి ఉద్యమాలతో పాటు,తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్రను పోషించారన్నారు.విజయ్ కుమార్ మృతి సామాజిక ఉద్యమాలకు తీరని లోటన్నారు.అంతకుముందు విజయ్‌కుమార్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో దొడ్డ నారాయణరావు, ములకలపల్లి రాములు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి. సత్యనారాయణ, పగడాల రామచంద్రారెడ్డి, రాయపూడి చిన్ని, గంధం బంగారు,చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వనపర్తి లక్ష్మీనారాయణ, వంగవీటి రామారావు, చందు నాగేశ్వరరావు, ఓరుగంటి ప్రభాకర్, కనగాల వెంకటరామయ్య, పెదనాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీను పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు అరెస్టు పట్ల నిరసన

నవతెలంగాణ-కోదాడరూరల్

టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు అరెస్టుపై ఆ పార్టీనాయకులు ఆంధ్రా, తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో సోమవారం నిరసన పెద్దఎత్తున తెలిపారు.గాంధీ జయంతి సందర్భంగా ఆంధ్రా తెలంగాణారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్ రోడ్‌లో నిరసన సంఘీబావ దీక్షను ఆ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేశారు.దీక్షకు పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీలు ముత్తినేని సైదేశ్వరావు, నంబూరిసూర్యం, రాష్ట్ర రైతుసంఘం ఉపాధ్యక్షులు ఉన్నం హన్మంతరావు,మండలఅధ్యక్షులు పిట్టల శోభన్‌బాబు, కోడేవాసు,ముంద్రారవికుమార్, మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నంబాబు, జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యేసోదరుడు శ్రీరామ్ చినబాబు, బీఆర్ఎస్ నల్లబండగూడెం సర్పంచ్ యరమాల బెంజిమన్, తక్కెళ్ళపాడు సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీ అల్సకాని శరభయ్య , బోయళ్ళరమేష్, మాగంటి ముత్తయ్యలు,మాజీ సర్పంచ్ ముంద్రారంగారావు, మేకలప్రతాప్,ముంద్రాగోపి, వక్కంతుల పూర్ణ, పొందూరి



కోటేశ్వరరావు,ఏటుకూరిసురేష్ , రేవంత్ రెడ్డి , ముంద్రామణికుమార్,ఈదర వెంకటేశ్వరావు, బోజడ్లసుబ్బారావు, నెలవెల్లి నారాయణ, వట్టికూటి సైదయ్యగౌడ్ ,ముంద్రాశ్రీనివాసరావు, ముంద్రావంశీ,మాగంటివెంకటేశ్వరావు, మాగంటి ముత్తయ్య,మాదాలశ్రీను పాల్గొన్నారు.

చంద్రబాబు సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా నేరేడుచర్లలో దీక్ష

నవతెలంగాణ-నేరేడుచర్ల

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గాందేయ మార్గంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సత్యం ,న్యాయం గెలవాలని కోరుతూ జైలులో చంద్రబాబు నిరాహార దీక్ష చేస్తుండగా దానికి కొనసాగింపుగా నారా భువనేశ్వరి చేపట్టే నిరాహార దీక్షకు పిలుపునివ్వగా బాబుకు మద్దతుగా నేరేడుచర్ల లో అభిమానులు పెద్ద ఎత్తున మద్దతు దీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుంకర ప్రదీప్తి , నిమ్మగడ్డ అన్నపూర్ణ , చెరుకూరి తిరుపతమ్మ , అరిబండీ కృష్ణ వేణి , పాతూరి సత్యవతి , అల్లు రాజేశ్వరి , కనకమేడల రమణమ్మ వేమూరి నాగవేణి , వేమూరి శైలజ , సి. హెచ్ . ప్రమీల , పచ్చా రత్తమ్మ, యం. ఉషా, పి.మంగ , ఇంజమూరి వెంకటమ్మ, రాధ, రావులపల్లి సుజాత, పుట్టా రాములమ్మ , పోలవరపు మణి, నాయకులు పాల్వాయి రమేష్ , ఇంజమూరి వెంకటయ్య , సుంకర క్రాంతి కుమార్ , పాతూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నిర్మాల మల్లయ్య జ్ఞానేశ్వరి దంపతుల ఉదాసీనత

- వార్డు ప్రజల సౌకర్యం కోసం సొంతస్థలాన్ని ఇచ్చిన వైనం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీలో 14వ వార్డుకు చెందిన నీర్మాల మల్లయ్యది సాధారణ మధ్యతరగతి కుటుంబం.ఆర్టీసీలో ఉద్యోగం చేసి రిటైరయ్యారు. అప్పటినుంచి తనకున్న కొద్దిపాటి వ్యవసాయం భూమిలో పొలం పనులు చూసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధి పనుల్లో భాగంగా 14 వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ శంకుస్థాపన చేశారు.14వ వార్డు ఇన్‌చార్జి సందీప్ నేత సీసీ రోడ్డు నిర్మాణం కోసం కొంత జాగా ఇవ్వాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారు.వార్డు ప్రజల సౌకర్యం కోసం సీసీ రోడ్డు నిర్మాణంలో తమవంతు సహకారంగా మల్లయ్య జ్ఞానేశ్వరి దంపతులు తమ సొంతింటిస్థలంలో 12 అడుగుల వెడల్పుతో 105 అడుగుల పొడవుతో సుమారు రూ.15 లక్షల విలువైన స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు.వారికి 40 ఏండ్ల నుండి తాగు నీటి అవసరాలను తీర్చిన చేదబావిని సైతం కోల్పోతున్నా, ఆర్థికంగా కొంత నష్టం కలుగుతున్నా ఇచ్చిన మాటకోసం, వార్డు ప్రజల సౌకర్యం కోసం స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు.గజం గెట్టు జరిగితేనే కొట్లాటలు, పంచాయితీలు, కేసులు పెట్టుకునే ఈరోజుల్లో కనీసం వారు ఇంత స్థలాన్ని ఉచితంగా ఇచ్చికూడా మున్సిపాలిటీ నుండి గానీ, ప్రభుత్వం నుండి గానీ నష్టపరిహారం తీసుకోలేదు.దీంతో దాతలకు వార్డు ప్రజలతో పాటు ఇన్‌చార్జి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భిక్షంనాయక్ మృతి బీఆర్ఎస్‌కు తీరనిలోటు

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని బెట్టితండా గ్రామానికి చెందిన బండావత్ భిక్షంనాయక్ మృతి బీఆర్ఎస్‌కు తీరనిలోటని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.సోమవారం గ్రామానికి వచ్చిన ఆయన భిక్షంనాయక్ పార్థివదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుమారులు బద్రునాయక్, సోములనాయక్‌తో పాటు కుటుంబసభ్యులను పరామర్శించారు.కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి,రామారావునాయక్, సజ్జాపురం సర్పంచ్ నర్సింహ, నాగేశ్వర్‌రావునాయక్, పాల్గొన్నారు.



క్రిమినల్ కేసులకు మూలం ఆస్తి తగాదాలే

నవతెలంగాణ-హుజూర్‌నగర్

క్రిమినల్ కేసుల నమోదుకు మూలం ఆస్తి తగాదాలేనని సీనియర్ సివిల్ జడ్జి జిట్ట శ్యాంకుమార్ అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా స్థానిక సభ్యులు జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు.జైలులో ఉన్నంతకాలం నిందితులు కోర్టు కస్టడీలోనే ఉంటారని, వారి క్షేమాన్ని చూడాల్సిన బాధ్యత కోర్టుదేనన్నారు. జైలు జీవితం అంటే మానసిక పరివర్తన కేంద్రం అన్నారు.అనంతరం ఖైదీలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎమ్మెస్ రాఘవరావు, ప్రసాద్, బి.ప్రవీణ్ ,నగేశ్, రాథోడ్, రామలక్ష్మీరెడ్డి, నాగేందర్, జైలు సూపరింటెండెంట్ మంత్రి ప్రగాఢ సీతా రామచంద్రరావు,శ్యామ్‌కుమార్, రవి, నాగేంద్ర పాల్గొన్నారు.


నేరేడుచర్లలో..

కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

పట్టణంలో సోమవారం కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సంఘం జెండాను జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వర్‌రావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు కొదమగుండ్ల నగేష్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎడవెల్లి చంద్రయ్య,టీడీపీ మండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, గిరిజన సంఘం నాయకులు నాగునాయక్, రైతుసంఘం మండల నాయకులు పాతూరి శ్రీనివాసరావు,కేవీపీఎస్ మండల కార్యదర్శి దోరేపల్లి.వెంకటేశ్వర్లు, కోదాటి సైదులు, ఎడ్ల సైదులు, ఎడవల్లి వెంకటేశ్వర్లు, కోటినాయక్, సిద్ధపంగా నరేష్,ఎడవెల్లి వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండలంలోని కొక్కిరేణి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ములకలపల్లి మైసయ్య, సైదులు,వట్టెపు కోటయ్య, ఉదయ్ కుమార్,ఎల్లమ్మ,సాత్విక్, పండు, నాగయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | అక్టోబర్ 03, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ -వలిగొండ రూరల్

వేములకొండ ఎంపిటిసి సామ రాం రెడ్డి,ముద్దాపురం సర్పంచ్ పెద్దిటి ఉప్పల్ రెడ్డి వారి అనుచరులు 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ మత్స్యగిరి గుట్ట ఛైర్మన్ కేసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ లో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భముగా రాం రెడ్డి మాట్లాడుతూ ఒక సంవత్సరం పైగా వేములకొండ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన తెలిపిన ఎవరు పట్టించుకోలేదన్నారు.ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి నూతన మండల ఏర్పాటుకు హామీ ఇవ్వడంతో వారు బిఆర్ఎస్ లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి , ఉప సర్పంచ్ జక్కా నర్మద వెంకట్ రెడ్డి , చీరిక వెంకట్ రెడ్డి ,వాకిటి కొండల్ రెడ్డి,గుర్రం కృష్ణ రెడ్డి, సామ ధర్మా రెడ్డి, గూడూరు యాది రెడ్డి, మీసాల ముత్యాలు,నవీన్ , అనిల్ , మదనా చారి, కిష్టయ్య , లక్ష్మయ్య , చంద్రయ్య, వెంకట్ రెడ్డి, ఉమా రెడ్డి, బక్కా రెడ్డి ,దయాకర్ రెడ్డి, కిష్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-బీబీనగర్



మండలంలోని పలు గ్రామాల్లో రాయరావుపేట్, జమిలాపేట్, జియపల్లి తండా, బీబీనగర్, కొండమడుగు,జైన పల్లి, నీల తండా, జంపల్లి ,గుర్రాల దండి, పెద్ద పలుగు తండా, గ్రామాలలో సోమవారం నాడు ఎమ్మెల్యే పైళ శేఖర్ రెడ్డి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసినారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని గ్రామాల్లో మౌలికలతో వసతులతో పాటు అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్ ,జడ్పిటిసి గోలి ప్రణీత పింగళ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ , సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగ లక్ష్యాలను రక్షించుకుందాం

- బీజేపీ విధానాలతో సామాజిక న్యాయం సమాధి
- కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకల్లో జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ

నవతెలంగాణ-భువనగిరి



దేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేయడానికి మనుస్మృతిని తిరిగి ప్రవేశపెట్టడానికి ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి సర్కార్ ప్రయత్నిస్తుందని ఆకుట్రలను ప్రతిఘటించి రాజ్యాంగ లక్ష్యాలను రక్షించుకోవడం ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలో కెవిపిఎస్ 25వ సంవత్సరాల ఆవిర్భావ వేడుకలలో భాగంగా కెవిపిఎస్ జెండాను ఆయన ఎగురవేశారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ ఆత్మగౌరవం , సమానత్వం, కులనిర్మూలన అనే లక్ష్యాల సాధన కోసం 1998 అక్టోబర్ 02 న కెవిపిఎస్ ఓ చారిత్రక అవసరంగా ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కులవక్ష, అంటరానితనం పై వేలాది గ్రామాల్లో సర్వేలు నిర్వహించి దశల వారి పోరాటాలు నిర్మించి ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను సాధించిందన్నారు. దళిత గిరిజనులు 30 శాతం వరకు ఉండగా కేవలం 4శాతం మాత్రమే నిధులు కేటాయిస్తున్న తరుణంలో 2004 నుండి 2013 వరకు దశల వారి పోరాటాలు నిర్మించి జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో దళిత గిరిజనులు నిధులు సమకూర్చే విధంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కెవిపిఎస్ పోరాడి సాధించిందన్నారు. దళితుల శవాలను పూడ్చుకోవటానికి స్థలం లేనప్పుడు శవపేటికలతో దశల వారి ఉద్యమం చేసి ప్రతి దళిత వాడకు రెండెకరాల ప్రభుత్వ భూమి స్మశాన స్థలం కోసం కేటాయించే విధంగా జీవో నెంబర్ 1235ను సాధించిందన్నారు దళితులకు 101 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వాలని జీవో నెంబర్ 342ను కెవిపిఎస్ పోరాడి సాధించిందన్నారు కులాంతర వివాహాల ప్రోత్సాహానికి జీవో నెంబర్ 12 ప్రకారం 2,50,లక్షల రూ. లు చెల్లించే విధంగా కేవీపీఎస్ పోరాడిందన్నారు రాష్ట్రంలో జరిగిన కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా కెవిపిఎస్ సమరశీలంగా పోరాడిందన్నారు.కేంద్రంలో బిజెపి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై 300 రెట్లు దాడులు పెరిగాయన్నారు. గోరక్షక దళాల పేరిట ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ శక్తులు పలుచోట్ల దళితులను హత్యగావించిందన్నారు ఎస్సీ ఎస్టీ లకు జనాభా దామాషా ప్రకారం రావలసిన నిధులు రాకుండా నీతి అయోగ్ ముసుకు ధరించిందన్నారు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి 2018లో బిజెపి సర్కారు పలుకుట్రలు చేసిందన్నారు ప్రజాగ్రహంతో ప్రతిఘటించడం వల్ల బిజెపి తోక ముడిచిందన్నారు.

నేడు రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేయడానికి ఆర్ఎస్ఎస్ ప్రాచీన భారత రాజ్యాంగం మనుస్మృతి అని ప్రయత్నిస్తుందన్నారు ప్రజలను మధ్యయుగాల కాలంలోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తుందన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా అమ్మడం ద్వారా రిజర్వేషన్లు రద్దు కాబడి సామాజిక న్యాయం సమాధిచేయబడుతుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపైన దాడులు రోజురోజుకి పెరుగుతున్నాయన్నారు వీటిని అరికట్టడమే కాకుండా వీటిని ప్రోత్సహించే సిద్ధాంత భూమిక బిజెపి విధానంలోనే ఉందన్నారు రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థలు సామాజిక న్యాయాన్ని రక్షించుకోవాల్సిన అవసరం నేటితరం పైన ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్.జాన్, సిఎచ్.ఈశ్వర్ బాబు,కే.గనేష్, జశ్వంత్, వంశీ,యం.చరన్,అరున్, అరున్,తరున్, అజయ్, సందీప్,షాంద్ పాష, ఆకాష్, సాయిచరన్ పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఆశయాలను సాధించాలి



భువనగిరిరూరల్..

- జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మహాత్ముని ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మాహత్మా గాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో మహాత్ముని చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. సత్యాగ్రహమే అయుధంగా, అహింస, శాంతి మార్గములో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహనీయుడు మహాత్మ గాంధీ అని, వారి ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకొని వారు చూపిన మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ భాస్కరరావు, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంకరయ్య, సామాజిక కార్యకర్తలు బంటు రామచంద్రయ్య, కొడారి వెంకటేష్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో.. మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపిటిసిలు బొక్క కొండల్ రెడ్డి, గడ్డమీద చంద్ర కళ వీరస్వామి, ఎంపీఓ అనురాదా దేవి, ఉపాధి హామీ ఏపి ఓ బాలస్వామి, కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో సోమవారం మహాత్మా గాంధీ 154 వ జయంతి సందర్భంగా కాచారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, విగ్రహ దాత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి విజయలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి, జడ్పిటిసి తోటకూర అనురాధ బీరయ్య, ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రామ్ రెడ్డి, పిఎసిఎసి చైర్మన్ ఇమ్మిడి రామిరెడ్డి, నాయకులు కర్రె వెంకటయ్య, గడ్డమీది రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ నరహరి, బెజడి కుమార్, సుంచు బాలయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: మహాత్మాగాంధీ జయంతిపురస్కరించుకొని కాంగ్రెస్, బిఆర్ఎస్, వైశ్య సంఘము, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గాంధీ పార్కులో ఉన్న మన గాంధీ విగ్రహానికి సోమవారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీపీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తంగళ్లపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్ కుమార్, చల్లగురుగుల రఘుబాబు, బాలరాజు, బెండ శ్రీ కాంత్ పాల్గొన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్రాంథాలయల సంస్థల చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, ఎ. వి కిరణ్ కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. పద్మశాలి ఆధ్వర్యంలో. యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిక్క వేంకటేశ్వరులు, పట్టణ పద్మశాలి సంఘాం అధ్యక్షులు యెర్రగుంట వెంకటేశం, ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్, కోశాధికారి శ్రీరామ్ సత్తయ్య, ఉపాధ్యక్షులు వలందాస్ ఆదినారాయణ, సెక్రెటరీ భింగి వైకుంఠం పాల్గొన్నారు. బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో. అ మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం స్థానిక గాంధీ పార్కు నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పాదారాజు ఉమా శంకర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్ రత్నపురం బలరామ్ పడమటి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ నల్లమాస సుమా వెంకటేశ్వర్లు, జనగాం కవిత నరసింహ చారి, నాయకులు సూర్వి శ్రీనివాస్, ఆకుతోట రామకృష్ణ, సుధాకర్, రాళ్ళబండి కృష్ణ చారీ పాల్గొన్నారు.

చౌటుప్పల్: సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలో గాంధీ జ్ఞానప్రతిష్టాన్ ఛైర్మన్ గున్న రాజేందర్‌రెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ మండలశాఖ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, యానాల ప్రభాకర్‌రెడ్డి, కేవీబీ.కృష్ణారావు, వెన్‌రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, యానాల రాధిక, పోలోజు శ్రీలత, బొబ్బిళ్ల మురళి, సంధ్య, వనం మమత, పేరేపల్లి పుష్ప, గోశిక శ్రీవిద్య, రాజపేట శ్రీలత, నీరజ, జ్యోతి, ఝాన్సీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలను పురపాలక కేంద్రంలో, మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటాలకు మున్సిపల్ ఛైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ పరిధిలో స్వచ్ఛందంగా శ్రమదానం చేసిన వారికి ప్రశంసా పత్రములు అందజేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, గుండు మధు, సామల మల్లా రెడ్డి, దేవరాయ కుమార్, కో-ఆప్షన్ సభ్యులు నుస్రత్ సుల్తానా, సయ్యద్ అజహర్, శ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్ రాజేష్ పాల్గొన్నారు.

రాజాపేట: మండలంలోని తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో తో పాటు కొత్తజాల, పారుపల్లి , బొందుగుల, రేణిగుంట, కురారం, జాల, తదితర గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతినీ ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఆర్ఓ, సర్పంచ్ ఠాకూర్ ధర్మేందర్ సింగ్ ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి,మోత్కుపల్లి ప్రవీణ్, రాపోలు లక్ష్మారెడ్డి, కాలే నరసింహులు మహిపాల్ వీరయ్య నాగేషమ్మ పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: ఆలేరు పట్టణం, వివిధ గ్రామాలల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆలేరు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ గాంధీ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ దాత, చింతకింది రామాంజనేయులు, ఆలేరు మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్, బేతి రాములు, జిల్ల గ్రంథాలయ డైరెక్టర్, ఆడెపు బాలస్వామి, ఆలేరు మున్సిపల్ కోప్షన్ నెంబర్ సీసా, రాజేష్ గౌడ్, మోర్తల రమణ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, పత్తి వెంకటేష్, సముద్రాల కుమార్, చింతల సాయిబాబా, మొరిగాడి, చంద్రశేఖర్, పసుపునూరి వీరేశం పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో, మల్లాపురం గ్రామంలో సోమవారం మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య, పట్టణ అధ్యక్షుడు బందారపు బిక్షపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ భరత్ గౌడ్, కౌన్సిలర్లు మల్లేష్ యాదవ్‌లు ఎంపీడీవో కార్యాలయంలో.. ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పిటిసి తోటకూర, ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు పాల్గొన్నారు. మల్లాపురంలో కార్యదర్శి ఉపేష్ వార్డు సభ్యులు జిన్నా బాలరాజు, గుల్లేని భాస్కర్ జీడిమడ్ల కృష్ణారెడ్డి, గోపి కృష్ణ స్వామి, గ్రామ పెద్దలు కర్రె వీరయ్య, పల్లెపాటి సత్యనారాయణ, మాధవరెడ్డి, కర్రె బీరు మల్లయ్య, గడసంతల శ్రీశైలం, గుజరాతి రాము, రైతు సమన్వయ సమితి కర్రె సత్తయ్య, కారింగుల కిష్టయ్య, చల్లూరి స్వామి, గడసంతల మల్లేష్, పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరు టౌను



ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం, ఆలేరు మున్సిపల్ లోని బహదూర్ పేటకు చెందిన ఇళ్ల స్థలాలు, లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టా పంపిణీ, ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి హాజరై ఇళ్ల స్థలాల పట్టాలు 40 మంది పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులనుదేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పర్ . శంకరయ్య, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పుట్ట .మల్లేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి. మాధవి వెంకటేష్ , స్థానిక కౌన్సిలర్లు బెతి .రాములు, రాయపురం. నరసింహులు,జిల్లా గ్రంథాలయపు డైరెక్టర్ ఆడెపు.బాలస్వామి, మాజీ సర్పంచులు దాసి.సంతోష్ జంపాల. దశరథ ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు పత్తి.వెంకటేష్, కుండే.సంపత్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల.సంపత్, వార్డు అధ్యక్షుడు వస్పరి. బాలయ్య, ఎండి.ఫయాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

క్రీడలలో యాదాద్రి జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని అందుకు అనుగుణంగా వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులను తయారు చేయాలని జిల్లా క్రీడల అధికారి కే .ధనుంజయ అన్నారు. పట్టణంలో సోమవారం ఫ్రెండ్స్ క్లబ్ వద్ద జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీని ఎనుకుని మాట్లాడారు. రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక్కరిని కబడ్డీ క్రీడాకారులను తయారు చేసి, జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలని కోరారు. పూల నాగయ్య కు ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎలక్షన్ అబ్జర్వర్ ,బొమ్మెళ్ళ. మల్లేష్, రాష్ట్రస్థాయి కబడ్డీ అసోసియేషన్ పర్యవేక్షకులు బి.అనిల్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు ,న్యాతి. కృష్ణమూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు, గడసంతల. మధుసూదన్, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు చింతకింది. కృష్ణ, పోతుగంటి. సంపత్ కుమార్ గౌడ్, నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు గొంగిడి .మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, ఉపాధ్యక్షులు రాములు, నాగేశ్వర్, కోశాధికారి గంధమల్ల. కుమార్, జాయింట్ సెక్రెటరీ బొమ్మల్ల. మల్లేష్, పూలచంద్ర కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ కే రాము, వై సందీప్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామ్, కొండల్‌లుగా ఎన్నికయ్యారు .

స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



భారత హరిత విప్లవ సారథి, పితామహుడు వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫారసులను పాలకులు అమలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సిపిఐఎం పార్టీ కార్యాలయం ఆవరణలో స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1965లో దేశంలో తీవ్ర కరువు నెలకొని ఆహార ధాన్యాలు కొరతగా ఉండి ఆకలి చావులు, రైతు ఆత్మహత్యలు చేసుకుంటున్న సమయంలో స్వామినాథన్ ఆధ్వర్యంలో హరిత విప్లవం ప్రారంభించి, దేశంలో వరి, గోధుమ అధిక ఉత్పత్తి వంగడాల ఉత్పత్తి ద్వారా విత్తన రంగంలో పెను మార్పులు తెచ్చారని, ఆహార ధాన్యాల లోటుతో ఉన్న భారతదేశం 1985 నాటికి ఎగుమతుల దేశంగా మారిందన్నారు. 2004లో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ రైతు కమిషన్ ఛైర్మన్ గా స్వామినాథన్ ను ఎన్నుకున్నారని, ఆయన 2006లో ప్రభుత్వానికి రైతు పండించిన పంటలకు ఉత్పత్తి వ్యయం పై అదనంగా 50 శాతం ధర నిర్ణయించాలని, వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలని, రైతులకు అవసరమైన పెట్టుబడి సహాయాన్ని బ్యాంకు రుణాల ద్వారా అందించాలని, రైతు పండించిన పంటలను గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని నివేదిక సమర్పించారని అన్నారు. స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తేనే స్వామినాథన్ ఆశయం నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గన్నేబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మేడబోయిన శ్రీనివాస్, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, నాయకులు బలుగూరి అంజయ్య, కందుల హనుమంతు, దోమలపెల్లి నరసింహ, గొరిగె సోములు, మెట్టు శ్రవణ్, మోటే సైదులు, జనాపాల రమేష్, గట్టు పరమేష్ పాల్గొన్నారు.

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. అనంతరం వారికి రూ.10వేలు విరాళం అందజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బందారపు బిక్షపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ భరత్ గౌడ్, కౌన్సిలర్లు మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు పట్టణంలో సోమవారం అంగన్వాడీలు మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి అనంతరం తమ డిమాండ్ల పరిష్కారం కోసం నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మోరిగాడి రమేష్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సంఘీ. రాజు , డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి, బోనగిరి గణేష్ పాల్గొన్నారు.

రాజాపేట: అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయకపోతే పీఆర్సీ ఎలా వస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న అన్నారు. సోమవారం అంగన్వాడీలు గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తమ నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీలు పర్మినెంట్ కానప్పుడు అంగన్వాడీ టీచర్స్ కి పిఆర్సి ఎలా వర్తిస్తుందని విషయంపై నిరసన కొనసాగిస్తామని జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న అన్నారు.

'నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్లు తెచ్చా'

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట



నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్ల రూపాయల నిధులు తెచ్చానని మళ్లీ ఈసారి తననే ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రజలను కోరారు. సోమవారం మండలంలోని ఎన్నారం రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ పునఃనిర్మాణ పనులకు, సర్నేనిగూడెం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రూ.10 లక్షల వ్యయంతో వడ్డెర సంఘ భవన నిర్మాణ పనులకు, వెల్లంకి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు, రూ.10 లక్షల వ్యయంతో వడ్డెర సంఘ భవన నిర్మాణ పనులకు, సిరిపురం గ్రామంలో రూ.9 కోట్లతో నిర్మించనున్న ఇంద్రపాలనగరం-వెలిమినేడు వయా సిరిపురం బిటి రోడ్డు నిర్మాణానికి, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు, రామన్నపేట మండల కేంద్రంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న యాదవ సంఘ భవన నిర్మాణ పనులకు, రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆర్ఎంపి యూనియన్ బిల్డింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి స్వంత నిధులతో నిర్మించిన బస్ స్టాండ్ ను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందారుల కార్పొరేషన్ ఛైర్మెన్ బాలరాజు యాదవ్, స్థానిక ఎంపిపి కన్నెబోయిన జ్యోతి, జెడ్పిటిసి పున్న లక్ష్మి జగన్ మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, వివిధ గ్రామాల సర్పంచులు మెట్టు మహేందర్ రెడ్డి, ధర్నే రాణి, ఎడ్ల మహేందర్ రెడ్డి, అప్పం లక్ష్మి నర్సు, ఎంపీటీసీలు ఏనుగు పుష్పమ్మ, ఎర్రోళ్ల లక్ష్మమ్మ నరసింహ, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, బడుగు రమేష్, గోరిగే నరసింహ, పిఎసిఎస్ ఛైర్మెన్ నంద్యాల భిక్షం రెడ్డి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశ్, నాయకులు అంతటి రమేష్, బద్దుల రమేష్, బొక్క పురుషోత్తం రెడ్డి, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ముక్కముల సత్తయ్య, ఎడ్ల సురేందర్ రెడ్డి, కొండూరు శంకర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీ-జాక్ నుండి సీఐటీయూలో చేరిన అంగన్వాడీలు

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని టీ-జాక్ నుండి 135 మంది అంగన్వాడీ ఉద్యోగులు సోమవారం మోత్కూరు పట్టణంలో జరిగిన అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ సమావేశంలో సీఐటీయూ యూనియన్‌లో చేరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న సిలివెరు రమాకుమారిల సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. మోత్కూర్ ప్రాజెక్ట్ నూతన కమిటి అధ్యక్షురాలిగా యం ఉపేంద్ర, కార్యదర్శిగా సిహెచ్ నర్మద, ఉపాధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి సహాయకార్యదర్శి నిరీక్షణ, కోశాధికారిగా జి స్వప్నలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పుష్ప, యాదలక్ష్మి, వాణి, మహేశ్వరి, ఉమ, వసుమతి, శ్రీలత, సుశీల పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులపై వేధింపుల ఆపాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

నవతెలంగాణ-భువనగిరి రూరల్



మధ్యాహ్న భోజన కార్మికులపై అధికారుల వేధింపుల ఆపాలని, వారికి రావాల్సిన పెంచినవేతనాలు బ్యాంకు ఖాతాలో వచ్చేవరకు సమ్మె యధావిధిగా కొనసాగుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మాత్మగాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు నిర్మల, సంధ్య, లక్ష్మీ, స్వప్న, శ్యామ్, అండాలు, వాణి, పద్మ, కృష్ణవేణి, లలిత, సుగుణలు పాల్గొన్నారు.

పాడి రైతుల అభివృద్ధియే మదర్ డెయిరీ లక్ష్యం

నవతెలంగాణ-రాజాపేట

పాడి రైతుల సంక్షేమమే మదర్ డైరీ లక్ష్యమని నల్గొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహాయ సహకార సంఘం చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పారుపల్లి గ్రామంలో పాల సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ కాలే నరసింహులు అధ్యక్షతన సమావేశం నిర్వహించి రైతులకు బ్యాటరీ లైట్లు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేయడం జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నష్టాల లో ఉన్న డైరీని లాభాల బాటలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. రైతులు ప్రమాద వశాత్తు మరణిస్తే కుటుంబానికి 50వేల రూపాయల పారితోషికాన్ని డైరీ అందిస్తుందని, ఉత్పత్తిదారుడు సహజంగా మరణించినట్లయితే 5000 రూపాయలునుండి పదివేల రూపాయలకు పెంచినట్లు తెలిపారు. నాణ్యమైన పాలు పోసి అధిక ధరలను పొందాలని కోరారు. ప్రైవేట్ డైరీ లకు పాలు పోసి మోసపోవద్దని తెలిపారు. ప్రతి రైతు తన పాడి పశువులకు సబ్సిడీతో కూడిన ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. అనంతరం చైర్మన్ శ్రీకర్ రెడ్డినీ రాపోలు లక్ష్మారెడ్డి , పాడి రైతులు శాలువా, పూలమాలతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, స్థానిక సర్పంచ్ ఎడ్ల స్వరూపా రామచంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి మేనేజర్ శేఖర్, డైరెక్టర్స్ జూకంటివీరయ్య, ఉప్పలయ్య, బాలమల్లు, మహేష్, మహేందర్, నగేషమ్మ, యాకయ్య, బిక్షపతి,వీరయ్య,దేశాయిరెడ్డి, గాలయ్య సోమయ్య సూపర్వైజర్ కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి

నవతెలంగాణ-బీబీనగర్

మధ్యాహ్న భోజన కార్మికులకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని సందర్శించినారు. సందర్భంగా శిబిరం వద్ద మాత్మ గాంధీ జయంతి పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పెంచిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని కొత్త మెనూ కు బడ్జెట్ కేటాయించాలని పెండింగ్ బిల్లును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణ అక్షయపాత్రకు అప్పజెప్పడానికి ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు బాల్ రాజ్ ,ఆలేటి వెంకటేష్ ,శివగోని అశోక్ గౌడ్, మేకల వరమ్మ చెరుకు వసంత, భాషాబోయిన లక్ష్మి ,పొగాకు పద్మ ఆలేటి నాగమణి, మద్దెల పారిజాత ,మాదారం కవిత, గడ్డం దేవమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు సంక్షేమ చట్టంపై అవగాహనా కార్యక్రమం

నవ తెలంగాణ భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని చీమల కొండూరు గ్రామంలో శ్రీ షిరిడి సాయి వయోవృద్ధుల ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వయోవృద్ధులకు జాతీయ న్యాయ సేవల పథకం, వయోవృద్ధుల సంక్షేమ చట్టం పై జూనియర్ సివిల్ జడ్జి డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఉచిత వైద్య సేవలను మెడికల్ ఆఫీసర్ దివ్య యం పి హెచ్. ఎ శాంతకుమారి అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి వయోవృద్ధులను ఉండే చట్ట పరమైనటువంటి హక్కులను మరియు జాతీయ న్యాయ సేవ సంస్థ పథకాలను వివరించి, వయో వృద్ధులు ఒంటరి వారు కారని వారికి అన్ని విధాల న్యాయ సహాయం చేయటానికి న్యాయ సేవ సంస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ సలహా శిబిరం ముఖ్య న్యాయవాది సరగడ జైపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో వయోవృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం భువనగిరి కోర్టు ఆవరణలో స్వచ్ భారత్ దీవస్ ను నిర్వహించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
మంగళవారం | అక్టోబర్ 03,2023 | www.navatelangana.com

రోడ్డుకు మరమ్మతులు



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మాచన్ పల్లి నుండి ,మర్యాల వడపర్తి రోడ్డు వరకు అధ్వానంగా మారడంతో సోమవారం బాలాజీ బ్లూ అగ్రిగేట్స్ యాజమాన్యం స్పందించి సొంత ఖర్చులతో రోడ్డు పనులు మరమ్మత్తులను సోమవారం చేపట్టారు.వెంటనే స్పందించి రోడ్డు పనులు ప్రారంభించినందుకు గ్రామస్తులు ప్రత్యక్ష కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు క్రషర్ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులను ఆదరించాల్సిన బాధ్యత అందరిదీ

- జిల్లా న్యాయ సేవా సమితి కార్యదర్శి జస్టిస్ దీప్తి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సమాజంలో మన చుట్టూ ఉన్న వృద్ధులను ఆదరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా న్యాయ సేవా సమితి కార్యదర్శి జస్టిస్ దీప్తి పేర్కొన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా న్యాయ సేవా సమితి సెక్రటరీ. జస్టిస్ దీప్తి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అనాధ వృద్ధాశ్రమంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. వృద్ధులకు హెల్త్ చెకప్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యాయ చట్టాలపై సీనియర్ సిటిజన్ చట్టాలపై వృద్ధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు రామకృష్ణ, వైద్యాధికారి లావణ్య, సిహెచ్ఓ. శ్రీరాములు ల్యాబ్ టెక్నీషియన్, సూపర్వైజర్, జిల్లా న్యాయ సేవా సమితి వాలంటీర్లు షబీర్ హుస్సేన్,ఏ. శ్రీశైలం చారి, పులిజాల రమేష్ అరుణ జ్యోతి, కె. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డికి దమ్మంటే ...

సూర్యాపేట నుండి పోటీ చేయాలి

- వారంటీ లేని కాంగ్రెస్
- కేసీఆర్ అంటే నమ్మకం.. మోదీ అంటే అమ్మకం,
- మంత్రి జగదీశ్‌రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించుకోవాలి
- రాష్ట్ర ఐటీ,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-సూర్యాపేట

ఆరు దశబ్దాలు పాలించినా కాంగ్రెస్ ఏమీ చేయకుండా మళ్లీ ఆరు గ్యారెంటీలంటూ వారెంటీ లేని గ్యారెంటీలు ఇస్తుందని రాష్ట్ర ఐటీ,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ వ్యంగాస్త్రాలు సంధించారు. సోమవారం జిల్లా కేంద్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులతో పాటు ఐటీ టవర్‌ను ప్రారంభించారు.జూనియర్ కలశాలలో దళితబంధు చెక్కులను,లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశారు. అనంతరం కేటీఆర్ మాట్లాడారు.కాంగ్రెస్ వారెంటీ అయిపోయి 100 ఏండ్లు అయ్యిందన్నారు. వారెంటీ లేని పార్టీ గ్యారెంటీలు ఇస్తుందని ఎద్దేవా చేశారు. హస్తం పార్టీ హయాంలో రూ.200 పింఛను ఇవ్వలేకపోయారని.. కానీ ఇప్పుడేమో వారు రూ.4000 పింఛను ఇస్తామని అంటున్నారని దుయ్యబట్టారు. ఆ పార్టీకి ప్రజలు 11 సార్లు అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. వారి హయాంలో పేలిపోయే ట్రాన్స్ ఫార్మర్లు, కాలిపోయే మోటార్లు ఉండేవని కేటీఆర్ చెప్పారు.హస్తం పార్టీ హయాంలో విద్యుత్ కావాలంటే ఏఈ,డీఈకి ఫోన్ చేసే పరిస్థితి ఉండేదన్నారు. 3 గంటలకు మించి విద్యుత్ ఇవ్వలేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ ముసలి నక్క అని నమ్మితే గొర్రెల మందకు తోడేలును కాపలా పెట్టినట్లే నని ఎద్దేవా చేశారు. ఓటుకు నోటు కేసులో దొరికి..... ఎమ్మెల్యే సీట్లు అమ్ముకునే వారి మాటలు నమ్మొద్దని కాంగ్రెస్‌లో సీట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు.ఒకవేళ హస్తం పార్టీకి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తారని కేటీఆర్ విమర్శించారు.







కరెంటు 24 గంటలు ఇవ్వడం లేదని పదే పదే అర్థరహిత విమర్శలు చేస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. ఎంతమంది వచ్చినా సరే.... బస్సులు మావే ఖర్చులు మావే.... ఏం ట్రైంకు పోయినా ఓకే అని కరెంటు తీగలు పట్టుకుంటే కరెంటు ఉందో లేదో తెలుస్తోందని కోమటిరెడ్డికి చురకలు వేశారు. అదేవిధంగా ఎవరికి డిపాజిట్ రాదో దమ్ముంటే కోమటిరెడ్డి సూర్యాపేటలో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ అన్నట్టుగానే మాది కుటుంబ పాలనే అన్నారు.మంత్రి జగదీశ్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు పట్టణంలోని లక్ష్మి టాకీస్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు.అదేవిధంగా పుల్లారెడ్డి చెరువు అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని ఎత్తులు వేసినా జగదీశ్‌రెడ్డి విజయం ఆపలేరన్న మంత్రి 50 వేల మెజార్టీతో జగదీశ్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా వేధిస్తున్న సాగు తాగునీటి సమస్యల నుండి పేట ప్రజలకు విముక్తి కల్పించామన్నారు. సూర్యాపేటలో 200 మందితో ప్రారంభించుకున్న ఐటీ పరిశ్రమను రాబోయే మూడేళ్లలో 5000 మందికి విస్తరిస్తామని పేర్కొన్నారు. పురపాలక శాఖ మంత్రి హోదాలో పట్టణ పరిశుభ్రతపై కేటీఆర్ కున్న అవగాహనతోనే ఎక్కడా లేనివిధంగా ప్రతి పట్టణంలో సివరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్లు, ఎప్పుడూ వినని ఫీకల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు వెలుస్తున్నాయన్నారు. పట్టణాల్లో పార్కులు, పరిశుభ్రమైన వాతావరణం, అద్దాలను తలపించే రహదారుల నిర్మాణం కేటీఆర్ విజన్ తోనే సాధ్యపడిందన్నారు. దశాబ్దాలుగా సూర్యాపేట ప్రజలను వేధించిన సాగు తాగునీటి సమస్యల నుండి విముక్తి కల్పించిన ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు.సూర్యాపేట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్, అడగగానే నిధులు ఇచ్చిన పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో రూ.7500 కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసినామన్నారు. చెప్పినవే కాకుండా సీఎం కేసీఆర్ ఆశీస్సులతో మెడికల్ కాలేజీని కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. త్వరలోనే ప్రభుత్వాస్పత్రి భవన నిర్మాణపనులను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు,కలెక్టర్ వెంకట్రావ్, ఎమ్మెల్యేలు గాదరికిశోర్‌కుమార్,సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, నాయకులు నంద్యాల దయాకర్‌రెడ్డి, గండూరి ప్రకాశ్ పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటన సాగింది ఇలా



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో ఐటీ హబ్ తోపాటు రూ.530 కోట్లతో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలకు ప్రారంభోత్సవ కార్యక్రమాలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. సోమవారం ఉదయం 10 గంటలకు హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి సూర్యాపేటకు చేరుకున్న కేటీఆర్‌కు రాష్ట్ర విద్యుత్ శాఖ గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఎస్వీకాలేజీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఆత్మీయ ఆలింగనంతో స్వాగతం పలికారు.హెలిప్యాడ్ నుండి నేరుగా పాత కలెక్టరేట్ వద్దకు కేటీఆర్ మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి ఐటీహబ్‌ను ప్రారంభించారు. అనంతరం అక్కడే గాంధీ జయంతి సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం ఐటీహబ్‌లో కొలువై ఉన్న పలు కంపెనీలను సందర్శించి, అక్కడి యాజమాన్యం,ఉద్యోగులతో ముచ్చటించారు. అక్కడి నుండి నూతనంగా నిర్మించిన సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను, ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. అండర్‌గ్రౌండ్ డ్రయినేజీపనులకు, పట్టణ వ్యాప్తంగా ఒకటి రెండు ప్యాకేజీల కింద నిర్మించనున్న సీసీ,డ్రైన్‌పనులకు, మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలకు వాటర్ పైప్‌లైన్, దోబీఘాట్ నిర్మాణాలకు కూడా శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడే నూతనంగా నిర్మించిన మున్సిపల్ కాంప్లెక్స్, మహిళా కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించి జాతికి అంకితం చేశారు.అక్కడినుండి కొత్త బస్టాండ్ నుండి సూర్యాపేట పురవీధులలో వేలాదిగా కదం దొక్కిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నియోజకవర్గం ప్రజలతో కలిసి ర్యాలీగా ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఎంజీ రోడ్డు లోని గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అక్కడినుండి శంకర్ విలాస్ సెంటర్ , వాణిజ్య భవన్, రాఘవప్లాజా, పీఎస్ఆర్‌సెంటర్, పూల సెంటర్ కల్నల్ సంతోష్‌బాబు చౌరస్తా మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేరుకొని బహిరంగ సభలో పాల్గొన్నారు. వేదికపై తొలుత సూర్యాపేట పట్టణంలో దశాబ్దాలుగా ఎటువంటి ఆదరణకు నోచుకోకుండా ఫుట్‌పాత్‌లపై చెప్పులు కుట్టుకుని జీవిస్తున్న వారి జీవితాల్లో నూతన వెలుగులు నింపేందుకు గాను ఆరుగురు చర్మకారులకు దళిత బంధు పథకం కింద బచ్చలకూరి సైదులు, గడ్డం నర్సింహ,చింతలచెర్ల రత్నమ్మ, గంట నాగరాజు, గోవుల రవి, శోభలకు ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున అందజేశారు.అనంతరం రహదారుల విస్తరణ సందర్భంగా దుకాణాలను కోల్పోయిన 22 మంది యజమానులకు నూతనంగా నిర్మించిన సమీకృత ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ నందు 22 దుకాణాలకు సంబంధించిన యాజమాన్య పత్రాలను లబ్దిదారులకు అందజేశారు.ఆ తర్వాత అక్రమాలు, అవినీతికి తావు లేకుండా లబ్దిదారుల సమక్షంలోనే లాటరీ పద్ధతిలో ఎంపిక చేసిన డబుల్ బెడ్ రూమ్ మంజూరుపత్రాలు అందజేశారు.అనంతరం బహిరంగ సభలో మాట్లాడిన మంత్రి కేటీఆర్ కాంగ్రెస్, బీజేపీ నేతలపై విరుచుకుపడ్డారు.



సమాజ చైతన్యంలో నాటక రంగం పాత్ర ఎనలేనిది

- తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త కటుకోజ్వల ఆనందాచారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సమాజాన్ని చైతన్య పరచడంలో, విజ్ఞానవంతం చేయడంలో నాటక రంగం నిర్వహించిన పాత్ర ఎనలేనిదని తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త కటుకోజ్వల ఆనందాచారి అన్నారు. ఆదివారం నల్లగొండలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన తంగిరాల కృష్ణ ప్రసాద్ స్మారక రంగస్థల పురస్కార ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గురజాడ శ్రీశ్రీ లాంటి వైతాళికులైన కవులు ఏ అవార్డులను ఆశించకుండా సమాజాన్ని జాగృతం చేశారని, అట్లా నిరాడంబరంగా నాటక రంగం ద్వారా కృషి చేసిన కృష్ణ ప్రసాద్ స్మారక పురస్కారాన్ని అదే తరహాలో నేడు సంగీత సాహిత్య నాటక రంగాల్లో కృషి చేస్తున్న పురుషోత్తమాచార్యులకు ఇవ్వడం అభినందించదగ్గ విషయం అన్నారు. తంగిరాల చక్రవర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయవాడకు చెందిన ప్రముఖ రంగస్థలం నటులు కళా రత్న చింతా వెంకటేశ్వర్లు, ప్రముఖ సాహితీవేత్త పుప్పాల కృష్ణమూర్తి, అనంతోజు మోహనకృష్ణ, కోయ చంద్రమోహన్, సాగర్ల సత్తయ్య, మేరెడ్డి యాదగిరిరెడ్డి, పెరుమాళ్ళ ఆనంద్, బూరుగు గోపికృష్ణ, ఏభూషి నరసింహ మహమ్మద్ హసీనా, ఆలూరు విల్సన్, కోమటి మధుసూదన్, నామ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పున:ప్రారభించాలి

- యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మల్టీజోన్2లో నిలిచిపోయిన జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పున:ప్రారంభించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావరవి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవన్‌లో నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన నిర్వహించిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేస్తూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు విద్యాశాఖలో పెనుసంక్షోభాన్ని సృష్టించాయన్నారు. 2010 ఆగస్టు 23 కంటే ముందుగా సర్వీసులో చేరిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చినందునే 2012 డిఎస్సీకి ముందు నియామకమైన ఉపాధ్యాయులు టెట్ రాయాలన్న ఆలోచన కూడా చేయలేదన్నారు. ఇప్పుడు హఠాత్తుగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం స్కూల్ అసిస్టెంట్ పదోన్నతికి టెట్ తప్పనిసరి చేయడం అన్యాయమన్నారు. పదోన్నతులకు మినహాయింపును కొనసాగించాలని పేర్కొన్నారు. వీలుకాని పక్షంలో వచ్చే ఐదు సంవత్సరాలలో టెట్ పాస్ కావాలనే షరతుతో ఇతర అర్హతలు కలిగిన ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, జీ.నాగమణి మాట్లాడుతూ టీఎస్ యూటీఎఫ్ సంఘ సభ్యుల సంక్షేమ కోసం ప్రారంభించిన ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ ద్వారా ఇప్పటి వరకు మరణించిన ఆరు ఉపాధ్యాయ కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి ఆరు లక్షల రూపాయలు చొప్పున చెల్లించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులు బీ. శ్రీనివాసచారి, జీ. అరుణ కోశాధికారి, నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, వీ.రాజు, జీ.నరసింహ, మధుసూదన్ రెడ్డి, వై. శ్రీను, రమాదేవి, వెంకన్న, కృష్ణారెడ్డి, చిన్న వెంకన్న, మూర్తి, వరలక్ష్మి, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికీ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తా

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



నవతెలంగాణ-నేరేడుచర్ల

జర్నలిస్టులందరికీ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తానని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హామీ ఇచ్చారు.హుజూర్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నేరేడుచర్ల జర్నలిస్టులు ఎమ్మెల్యేను కలిసి ఇళ్లస్థలాలతో పాటు, ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొక్కటిగా అమలు చేస్తామన్నారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికీ ప్రభుత్వం అన్ని విధాలుగానూ అండగా ఉంటుందన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేలా కృషి చేయాలని కోరారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతో పాటు, ఇంటి నిర్మాణానికి అవసరమైన నిధులు కూడా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల జర్నలిస్టులు చామకూరి వీరయ్య గౌడ్(ప్రజాపక్షం), బుడిగె శంకర్‌గౌడ్(వీ6 వెలుగు), సట్టు శ్రీనివాను (నవతెలంగాణ), తునికిపాటి బాలకృష్ణ (ఆదాబ్ హైదరాబాద్), రావిరాల యుగంధర్ (జనం సాక్షి) చింతల శ్రీకాంత్(అక్షిత), పర్వతం పరమేష్ (ప్రజా జ్యోతి) తదితరులు పాల్గొన్నారు.

పుట్టుకతోనే ఏ మనిషి నేరాలు చేయడు

- శిక్షా కాలంలోనే సంస్కారం నేర్చుకోవాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఖైదీలు శిక్షకాలంలోనే సంస్కారం, నైపుణ్యము పెంపొందించుకొని, ఆరోగ్యవంతులుగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు కోరారు. సోమవారం 154వ గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర కారాగారంలో గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖైదీలు పరివర్తన చెంది మంచివైపు అడుగులు వేయాలన్నారు. మనిషి పుట్టుకతోనే ఎలాంటి నేరాలు చేయరని స్వార్థాలు, ఆవేశం పెరిగి చెడు వైపు పయనిస్తారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ అహింసతోనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారన్నారు. అందువల్లనే సమాజానికి ముప్పు వాటిల్ల కుండా మనుషులు జీవించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్వీ. కర్ణన్ మాట్లాడుతూ, జైలుకు వెళ్లిన వారిని ఖైదీలుగా ముద్ర వేసి సమాజంలో చిన్నచూపు చూస్తారన్నారని తెలిపారు. ఖైదీలు జైలులో ఉన్నప్పుడు అది శిక్షగా కాకుండా తమలోని ఆలోచనలకు పదును పెట్టి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ తాను ట్రైనింగ్ పీరియడ్లో భాగంగా అనేక జైళ్లను సందర్శించాను. ఎక్కడ ఇలాంటి సౌకర్యాలు లేవన్నారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే జైల్లో ఖైదీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపర్ ఇంటెండెంట్ లకావత్ దేవ్లా, 12వ బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాసరావు, న్యాయ సేవ అధికారి దీప్తి, సబ్ జైలర్ శోభన్ బాబు, నానాఫిషియల్ విజిటర్స్ మామిడి పద్మ అల్లావుద్దీన్, గుండెబోయిన లింగయ్య, బెల్లి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

గొర్ల పంపిణీ వేగవంతం చేయాలి

- జీఎంపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్

నవతెలంగాణ -భువనగిరిరూరల్



రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని, చదువుకున్న యువతీ యువకులకు 70శాతం సబ్సిడీతో గొర్ల ఫామ్స్ కోసం రుణాలు ఇవ్వాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 8లక్షల కుటుంబాలు 8109 సొసైటీలలో 7,61,895 మంది సభ్యులు 240.48 లక్షల జీవాల సంపదపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ చేస్తామని లబ్దిదారులుగా 7,31,368 మందిని ఎంపిక చేసి సగం మందికి గొల్ల పంపిణీ చేసి మిగతా 3,39,980 మందికి ఇవ్వాలి రాష్ట్రంలో 1,3,000 మంది అప్పులు తెచ్చి డిడిలు కట్టి ఏండ్లు గడుస్తున్నా వీటికి మిత్తి పెరుగుతుంది తప్ప గుర్ల పంపిణీ మాత్రం జరగడంలేదన్నారు. చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు రాక రోజువారి కూలిగా మారుతున్నారన్నారు. వీరికి 70శాతం సబ్సిడీతో గొర్ల ఫార్మ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత గొర్ల పంపిణీ వేగవంతం నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని మాట్లాడుతూ గొల్ల కురుమల అభివృద్ధి కోసం గొర్ల పంపిణీ పథకం ప్రవేశపెట్టి ఏడేండ్లు దాటినా పూర్తి చేయలేదని విమర్శించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మద్దెపురం బాలనర్సయ్య, సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు గంగదేవి జంగయ్య, దేవునూరి బాలయ్య,పాక జహంగిర్, మల్లెబోయిన రాజలింగం,తంగెల్ల బుచ్చయ్య,వెంకటయ్య,నరేష్, అయిలయ్య, ప్రభాకర్, రాములు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీ కొట్టి ఒకరు మృతిచెందగా మరొకరీ గాయాలు అయినా సంఘటన సోమవారం రాత్రి అమ్మనబోలు గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్కనపల్లి గ్రామానికి చెందిన ఆకుల రవి (38) బంధువుల కార్యానికి భార్యతో కలిసి వెళ్ళొస్తుండగా అమ్మనుబోలు గ్రామ శివారులో కొత్తపల్లికి వెళుతున్న ట్రాక్టర్ వేగంగా ఢీ కొట్టింది దీంతో రవి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి చేసి మునుగోడు రుణం తీర్చుకుంటా



చండూరు: మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించిన ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చుండూరులోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2014నుంచి 2018వరకు తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోయిందని గుర్తు చేశారు. మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్, జెడ్పీటీసీ కర్నటి వెంకటేశం, ఎంపీడీవో యాకూబ్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, గుర్రం వెంకటరెడ్డి, ఎత్తప మధుసూదన్‌రావు, ఉజ్జినిఅనిల్ రావు, చోప్పరివారిగూడెం సర్పంచ్ చొప్పరి అనురాధ వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



అవకాశవాద పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

రాబోయే ఎన్నికలలో మతోన్మాద బీజేపీ, అవకాశవాద బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామంలో జరిగిన ఆ పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని,కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాదం పేరుతో ప్రజలను కులం పేరుతో మతం పేరుతో విడదీస్తూ మనుషుల మధ్య ఐక్యతను మోడీ ప్రభుత్వం అరాచకాలను సృష్టిస్తుందని జూలకంటి రంగారెడ్డి తెలిపారు.బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారం రాగానే మహిళల మీద దాడులు పెరిగి,నిరుద్యోగం రోజు రోజుకు పెరిగిపోతుందని,ఏటా కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోడీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆయన దుయ్యబెట్టారు.స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న బిజెపి ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందలేదని,తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు మోసం చేసిందని ఆయన చెప్పారు.అదేవిధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 9 సం.లు గడిచిన ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నల్లధనం బయటికి తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి 15 లక్షలు బ్యాంక్ అకౌంట్లో వేస్తామని చెప్పి,బడా శక్తులకు ప్రభుత్వ సంస్థలను అమ్మేసి నిరుద్యోగం పెంచే విధంగా మోడీ ప్రభుత్వం చేస్తుందని ఆయన తెలిపారు. రైతులపై తీసుకొచ్చిన నల్ల చట్టాలను రైతు సంఘం నాయకుల పోరాటం ద్వారా చట్టాలను వెనక్కి తీసుకోవడం జరిగిందని చెప్పారు.మేడ్ ఇన్ ఇండియా,మేక్ ఇన్ ఇండియా అనే పదాలు ఊసే లేకుండా పోయాయని చెప్పారు.స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన చట్టాలను దేశంలో బిజెపి,రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు తుంగలో తొక్కారు అని చెప్పారు.ప్రజల నుండి పన్ను వసూలు చేస్తున్న,హెూల్ సెల్ గా ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ వ్యక్తులకు అమ్ముతున్నారని జూలకంటి రంగారెడ్డి త్రివ ఆవేదన వ్యక్తం చేశారు.గవర్నర్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని రాష్ట్రాలపై రాజకీయ దాడులకు దింపుతున్నారని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ మునుగోడు ఉపఎన్నికల్లో కమ్యూనిస్టులను వాడుకొని,అవకాశవాద రాజకీయాలకు తెలియలేపారని జూలకంటి రంగారెడ్డి తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ చేసే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను సిపిఎం పార్టీగా ప్రజల పక్షాన ఉండి ఎండగట్టాలని ఆయన చెప్పారు.దేశంలో మతోన్మాద బిజెపి, రాష్ట్రంలో అవకాశవాద బీఆర్ఎస్ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక మోహన్, బీరక సంజీవరెడ్డి, రాగిరు కృష్ణయ్య, బొజ్జ బాలయ్య, సీనియర్ నాయకులు చిట్యాల బుచ్చిరెడ్డి, జక్కిడి రాంరెడ్డి, కందాల రవీందర్ రెడ్డి,భీమిడి ప్రభాకర్ రెడ్డి, పొట్ట శ్రీను, పల్లె మధుకృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, కొండే శ్రీశైలం, చింతల సుదర్శన్, చెన్నబోయిన వెంకటేశం, పల్లె శివ, మీసాల శ్రీను, అంతటి అశోక్, బోయ యాదయ్య, శ్రీకాంత్, అలివేలు, ఎల్కరాజు యాదగిరి, కొంతం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

మనువాద పాలకుల నుండి రాజ్యాంగ రక్షణకు ఉద్యమించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి



నవతెలంగాణ-సూర్యాపేట

దళితుల హక్కుల పరిరక్షణ, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడేది కేవీపీఎస్ అని, కెవిపిఎస్ 25 ఏళ్ల పోరాట స్ఫూర్తితో అంబేద్కర్ రచించిన రాజ్యాంగ రక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు. కెవిపిఎస్ 25 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక మినీ ట్యాంక్ బండ్ దగ్గర ఆ సంఘం జెండాను ఆవిష్కరించి 25 ఏండ్ల సూచికగా 25 బ్లూ బెలూన్లను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధికి తరతరాల నుండి శ్రమను దారపోస్తున్న దళితులు నేటికీ అమానుషమైన అంటరానితనం, కులవివక్ష అత్యాచారాలు, అణిచివేతలకు సాంఘిక బహిష్కరణలకు గురవుతున్నారన్నారు. భూమి,నీరు, సంపద,బడ్జెట్ అభివృద్ధిలో వాటా దక్కక కడు పేదలుగానే ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు.దళితుల సామాజిక సాధన కోసం 1998 అక్టోబర్ 2న ఏర్పడిన కేవీపీఎస్ ఈ 25 ఏండ్ల పాటు దళితులు ఎదుర్కొంటున్న కుల వివక్ష, అంటరానితనం కు వ్యతిరేకంగా దేవాలయ ప్రవేశం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, నోడల్ ఏజెన్సీ, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్,దళితులకు స్మశాన వాటికలకు స్థలం, దళితులకు ఉచిత విద్యుత్తు లాంటి అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందన్నారు. సామాజిక ఆర్థిక సమానత్వం సాధించాలని విశాల ఐక్యత ద్వారా కుల వివక్షను నిర్మూలించి అంతిమంగా కుల వ్యవస్థనే నిర్మూలించాలనే లక్ష్యంతో పోరాడుతున్నదన్నారు .ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు తొలగించాలని కుట్ర చేస్తున్న మనువాద పాలకులకు వ్యతిరేకంగా దళితులందరూ ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈ నెల 9వ తేదీ వరకు వాడవాడలా సంఘం 25వ ఆవిర్భావ దినోత్సవాలు జరుపుతామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇరుగు రమణ,సుందర్,విజయ్, వెంకటేశ్వర్లు,తిరుపతిరావు, సాయికిరణ్, సాయిరాం, మహేష్,చంటి,వంశీ, వెంకటేష్, గోపి,క్రాంతి,దాసు, శిరీష,త్రివేణి,కావ్య,అఖిల, వినీషా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన వైద్య సిబ్బంది

- జీవో నెంబర్ ఎం.ఎస్ 142ను రద్దు చేయాలి



నవతెలంగాణ-కోదాదరూరల్

జీవో నెంబర్ ఎంఎస్ 142 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వైద్య సిబ్బంది రోడ్డెక్కారు. సోమవారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 142 జీవో రద్దు కమిటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ నిరంజన్ , డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి మాట్లాడారు. వైద్య, ఆరోగ్య శాఖలో హేతుబద్ధీకరణ పేరుతో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కార్యాలయాల ఎత్తివేత, సిబ్బంది బదిలీలకు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఎంఎస్ 142 ను భేషరతుగా రద్దు చేయాలని కోరారు.142 జీవోతో వైద్య ఆరోగ్యశాఖ ఉనికి కోల్పోతుందన్నారు. ప్రజల ఇంటి ముంగిటకు ఆరోగ్య సేవలు అందిస్తున్న శాఖను నిర్వీర్యం చేయడం విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు.142 జీవో రద్దు స్టీరింగ్ కమిటీ నాయకులు యాతాకుల మధుబాబు, అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యశాఖలో ఇటువంటి జీవో గొడ్డలి పెట్టన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ ధర్మతేజ,డాక్టర్ నవ్య, ముక్కా శ్రీను, మహేష్,కృష్ణ, అంజన్న, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ ఫర్వీన్, త్రినాథ్, లింగయ్య, శైలజ ,ఆరోగ్య కార్యకర్తలు విజయలక్ష్మి, ఇందిరా, రాగసుధా, మంగ,మహేశ్వరి, కల్యాణి, కల్పన,మార్తా, రాధ, కళావతి, కల్పన, నీరజ, జ్యోతి,ధనమ్మ,కనకదుర్గ,వెంకటనారాయణ, శ్రీదేవి, రత్నమేరీ, సుబ్బు,సురేంద్ర,రాము,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మోడీ అబద్ధాల కోరు

- రెండు మార్లు రుణమాఫీ చేసింది నిజం కాదా
- పనికిమాలిన పంచాయితీలతో లబ్దిపొందాలని ప్రయత్నం
- కాంగ్రెసోళ్లకు ఓటేస్తే ఆగమే
- ఐదేండ్లలో ఐదుగురు సీఎంలు
- మాటనిలబెట్టుకున్న మొనగాడు కేసీఆర్
- నల్లగొండలో గులాబీ జెండాను ఎగురవేద్దాం



నవతెలంగాణ-మిర్యాలగూడ

మొన్న తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీ పచ్చి అబద్ధాలు మాట్లాడి వెళ్లాడు.. నోరు విప్పితే అన్ని అబద్ధాలే..65ఏండ్లలో కానీ రుణమాఫీ తొమ్మిదేండ్ల కాలంలో రెండుమార్లు రుణమాఫీ చేసింది నిజం కాదా.. మేమంటే ఎందుకో మోడీకి గిట్టదుమరి అని ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల



తారకరామారావు అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లాకేంద్రంలో ఐటీహబ్, పలు అభివృద్ధి కార్యక్రమాలను విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్యయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎన్‌జీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో వారితో కలిసి ఆయన ప్రసంగించారు. పనికిమాలిన పంచాయితీలు పెట్టిరాజకీయంగా లబ్దిపొందాలని బీజేపీ చూస్తుందని, తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయా అని ప్రశ్నించారు. ఆ రాష్ట్రాల్లో ఎప్పుడైన రుణమాఫీ చేశారా.. అని ప్రజలు దీనిని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మోడీ పచ్చిఅబద్ధాలు చెప్పారన్నారు. అలాంటి పార్టీకి తెలంగాణలో స్థానంలేదన్నారు. సింగిల్ డిజిట్‌గూడా సీట్లు రావన్నారు. 65ఏండ్ల పాలనలో సాధ్యం కానీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. ఎలాగైనా అధికారంలోకి రావాలనే తపనతోనే కాంగ్రెసోళ్ల ట్రిక్కుల ప్లే చేస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీకార్డులిచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వారెంటీ లేని కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ ఎక్కడిదని ప్రశ్నించారు. కర్మ కాలీ కాంగ్రెసోళ్లకు ఓటేస్తే భవిష్యత్తు ఆగమవుతుందని , ఐదేండ్లలో ఐదుగురు ముఖ్యమంత్రులు మారుతారని ఎద్దేవా చేశారు. సీల్డ్ కవర్లతో ఢిల్లీ చుట్టూ తిరగడమే ఆ నాయకులకు సరిపోతుందన్నారు. ఆ పార్టీలో 15మందికి పైగా సీఎం అభ్యర్థులు ఉన్నారని, అందరూ సీఎంలేనని చెప్పుకుంటున్నారని అన్నారు. మంత్రులుగా ఉన్న జానారెడ్డి , కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు జిల్లాకు చేసింది ఏమిటో చెప్పాలన్నారు. ఉచిత కరెంట్ 24గంటలు రావడంలేదని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అవాస్తవాలు చెబుతున్నాడన్నారు. నిజంగా ధైర్యం , దమ్ము ఉంటే రేవంత్‌రెడ్డి, ఇతర బడానాయకులను వెంటబెట్టుకొని రావాలని, దానికి తానే ఖర్చులు భరిస్తానని, సబ్‌స్టేషన్ వద్ద వరుసలో నిలబడి కరెంట్ తీగలను పట్టుకుంటే కరెంట్ వస్తుందో..రావట్లేదో తెలుస్తదని ఎద్దేవా చేశారు. జిల్లాలో ఫ్లోరైడ్ కారణం వీరు కాదా అని , అలాంటి ఫ్లోరైడ్‌ను తరిమికొట్టిన ఘనత గులాబీ జెండాదేనన్నారు. భవిష్యత్తులో నల్లగొండ జిల్లాలో చందమామ లాంటి పిల్లలు పుడ్తారన్నారు. విజన్ ఉన్న నాయకుడిగా కేసీఆర్ మొనగాడుగా నిలిచారన్నారు. విద్య వైద్యం, వ్యవసాయం, ఉపాధి అలా చెప్పుకుంటూ పోతే అన్ని రంగాల్లోనూ ప్రగతి సాధిస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రానిదేనన్నారు. దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. సంక్షేమం , అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న కేసీఆర్‌కు ప్రజలు అండగా నిలవాలని, నల్లగొండ జిల్లాలో మరోమారు గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభసభ్యులు బడుగు లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీంద్రకుమార్, గాదరి కిశోర్, నోముల భగత్, భాస్కర్‌రావు, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీచైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భేష్...





- 1350 కోట్లకుపైగా పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి కేటీఆర్
- కేటీఆర్ సభ సక్సెస్..
- బీఆర్ఎస్ శ్రేణుల్లో రెట్టింపైన ఉత్సాహం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



ప్రారంభోత్సవాలకు సంబంధించి సోమవారం నల్లగొండ పట్టణంలో పర్యటించారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం అనంతరం నల్లగొండ ఎన్జీ కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రగతి నివేదన సభకు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లను చేశారు. ఈ సభకు బీఆర్ఎస్ నల్లగొండ నియోజక వర్గ నాయకుల తో పాటు ప్రజలు భారీగా తరలివచ్చారు. భారీగా తరలివచ్చిన జనాలతో సభ సక్సెస్ కావడంతో నాయకుల్లో ఉత్సాహం మరింత రెట్టింపైంది.

నల్గొండ పట్టణం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభం చేయటానికి మధ్యాహ్నం 3.10 గంటలకు హెలికాప్టర్ ద్వారా 12 వ బెటాలియన్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. మంత్రి కేటీఆర్‌తో కలిసి మంత్రి జి.జగదీశ్ రెడ్డి ,రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌తో కలిసి చేరుకున్నారు. మంత్రి కేటీఆర్ స్థానిక శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,దేవర కొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్,మిర్యాలగూడ శాసన సభ్యులు ఎన్.భాస్కర్ రావు,గ్రంథాలయ చైర్మెన్‌మల్లికార్జున రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ అర్‌వి.కర్ణన్, ఎస్పీ అపూర్వ రావు, అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్ లు,పుష్ప గుచ్ఛం అంద చేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నేరుగా మర్రి గూడ బైపాస్ జంక్షన్ చేరుకుని 45 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఫ్లై ఓవర్‌కు శంకుస్థాపన చేశారు. మర్రిగూడ జంక్షన్ వద్ద 146.60 కోట్ల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న రోడ్డు విస్తరణ మీడియన్, సెంట్రల్ లైటింగ్ , ఫుట్ పాత ల ప్రారంభించారు .90 కోట్ల తో నిర్మాణం పూర్తి చేసుకున్న ఐటి హబ్‌ను మంత్రులు ప్రారంభించారు. అనంతరం ఐటి కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగాలు పొందిన అభ్యర్థులతో ముఖా ముఖి సంభాషించారు. నల్గొండ పట్టణం లో ఐటిహబ్ ఏర్పాటు చేయటం మాకు నల్గొండ యువతకు ఉద్యోగాలు రావడం సంతోషంగా వుందని మంత్రితో చెప్పారు. రైల్వే ట్రాక్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఆవిష్కరించారు. అక్కడ పాల కేంద్రం లోచేనేత జౌళి శాఖ రాష్ట్ర ప్రయోజిత పథకాలను ప్రారంభించారు. మునుగోడు నియోజక వర్గంలోనీ గట్టుప్పల్, తెరట్పల్లి క్లస్టర్లలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు ఫ్రేమ్ మగ్గాలు మంత్రి అందజేశారు.





తెలంగాణ చేనేత మగ్గం పథకంలో భాగంగా గుంట మగ్గాల స్థానంలో చేనేత ఆధునీకరణలో భాగంగా 10 మంది ఫ్రేమ్ మగ్గాలు చేనేత కార్మికులకు అందజేశారు. చేనేత కళాకారుల మొబైల్ యాప్ ప్రారంభించారు. టి-నేతన్న యాప్ ద్వారా చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులకు సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ఈ మొబైల్ యాప్ జియో ట్యాగింగ్, ఆధార్ అనుసంధానము, ఐ డి, హెల్త్ కార్డు, క్యూఆర్ కోడ్ ద్వారా చేనేత కార్మికుల సమగ్ర సమాచారంతెలుసుకోవచ్చన్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందడానికి సులభతరం అవుతుందన్నారు. ఈ యాప్ చేనేత కార్మికుల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పు తీసుకువస్తుందన్నారు. గడియారం సెంటర్ లో 90.61 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నల్లగొండ కళాభారతి, 139.21 కోట్ల రూపాయల వ్యయంతో ఉదయ సముద్రం ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు , 55 కోట్ల రూపాయల వ్యయంతో పట్టణంలోని అన్ని వార్డులు, విలీన గ్రామాలలో అభివృద్ధి పనులకు, 56.75 కోట్లతో వాటర్ సప్లై ఇంప్రూవ్ మెంట్ వర్క్స్ పనులకు, 216.19 కోట్ల రూపాయల వ్యయంతో మిగిలిన వార్డులలో యూజీడీ పనులకు, 6.25 కోట్ల రూపాయల వ్యయంతో గడియారం సెంటర్లో నిర్మించనున్న 6 సూట్ ల గెస్ట్ హౌస్ కి , 6 కోట్ల రూపాయల వ్యయంతో కలెక్టరేట్ వద్ద నిర్మించనున్న ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయానికి , 12 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వేర్ హౌసింగ్ కమర్షియల్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు. 40 లక్షలతో నిర్మించిన సుభాష్ చంద్ర బోస్ విగ్రహ ఆవిష్కరణ, 1.66 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన షెల్టర్ ఫర్ అర్బన్ హోమ్లెస్ 1.11 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు బజార్, 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన డా, బిఆర్ అంబేద్కర్ జంక్షన్ వర్చువల్ గా ప్రారంభోత్సవం చేశారు. నల్గొండ పట్టణం లో సుమారు 1350 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు, శంకుస్థాపన , ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలుఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

నవతెలంగాణ-తిరుమలగిరి

సీఎం సహాయ నిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ మండల నాయకులు దూపటి రవీందర్ అన్నారు. సోమవారం తిరుమలగిరి మండలం మామిడాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కుర్ర నాగరాజు అత్త భాగ్యమ్మకు మంజూరైన రూ.60 వేల విలువైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోతు యాకోబునాయక్, మామిడాల సర్పంచ్ బెడిద కర్నాకర్, రాజు పాల్గొన్నారు.

పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో బహుజన ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్, గౌడల ఆత్మీయ సమ్మేళన సభ,సేఫ్టీ మోకుల వాల్‌పోస్టర్ ను సోమవారం హైదరాబాదులోని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్కాపురి శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడారు.ఈ నెల 5వ తేదీన మామిడిపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్,తెలంగాణ చిత్తలూరి కృష్ణమూర్తి, నరేష్‌గౌడ్,శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

విప్లవ వీరుడు చేగువేరా స్ఫూర్తితో పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలిన, నిరుద్యోగులు, ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మిని ట్యాంక్ బండ్ దగ్గర నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు గోకినెపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ లు పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి భూక్యా రాంజీ, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ ఐఎఫ్టియు జిల్లా నాయకులు వాజీద్, గులాం హుస్సేన్, విజయ్ రెడ్డి, సురేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గణేశ్ శోభాయాత్ర

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని మాచారం గ్రామ ఆవాసం అనిరెడ్డిగూడెం, విద్యానగర్‌లలో రాజేష్ అన్న యువసేన ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ విగ్రహాలకు శోభాయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముదిరెడ్డి రాజేశ్‌రెడ్డి, రాజేశ్ అన్న యువజసేన సభ్యులు పాల్గొన్నారు.

చివ్వెంల: మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో సోమవారం గణనాథుని శోభాయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోగుల వీరబాబు, మచ్చగోపి, కొండ నిక్షిత్, గోగుల నరేష్, జంపాలసాయి, గోగులమధు, గోగుల విష్ణు, గ్యార శ్రీకాంత్, గ్యారబాబు, కిషోర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఫొటో ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నాగారం

ఈనెల 6,7,8వ తేదీలలో హైదరాబాద్‌లో జరిగే ఫొటోగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలని ఫొటోగ్రఫీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి కోరారు.ఈ సందర్భంగా నాగారం మండల కేంద్రంలో సోమవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఫొటోగ్రఫీ అనేది చెరిగిపోని ఒక మధుర జ్ఞాపకం లాంటిదన్నారు.ఫొటోగ్రఫీలో రోజురోజుకు కొత్తదనాన్ని నేర్చుకోవాలని ఉద్దేశంతో ఫొటో లాంటి ఎగ్జిబిషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు పొదిల శ్రీనివాస్,జిల్లా కోశాధికారి బండారు లాలు,నాగారం మండల అధ్యక్షుడు బొబ్బలి మహేష్,కోశాధికారి తరాలకృష్ణ,ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్,కార్యవర్గ సభ్యులు మురళి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ చైర్మెన్‌గా కేసిరెడ్డి కోటిరెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలపరిధిలోని లింగాల గ్రామంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయ కమిటీ చైర్మెన్‌గా అదే గ్రామానికి చెందిన కేసిరెడ్డి కోటిరెడ్డి ఎన్నికయ్యారు.సర్పంచ్ మామిడి వెంకన్న మామిడి వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికైనట్టు గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు కోటిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

రాజ్యాధికారమే బీసీల అంతిమ లక్ష్యం

నవతెలంగాణ-గరిడేపల్లి

రాజ్యాధికారమే బీసీల అంతిమ లక్ష్యం కావాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేటజిల్లా కమిటీ కన్వీనర్ దూళిపాళ ధనుంజయనాయుడు పిలునిచ్చారు.సోమవారం ఆయన గరిడేపల్లిలో పాత్రికేయులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లవుతున్నా బీసీలు వివక్షకు గురవుతూనే ఉన్నారన్నారు.బీసీలు ఎన్నిరూపాల్లో ఉద్యమించినప్పటికి పాలకుల్లో చలనం లేకుండా పోయిందని, అందుకు ప్రధాన కారణం బీసీల మధ్య ఐక్యత లేకపోవడమేనని విచారణ వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రస్తుత పాలకులకు భంగపాటు తప్పదని జోష్యం చెప్పారు.

కేంద్రం జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కేంద్రం జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని పట్టణంలోని ఐజేయూ జిల్లా యూనియన్ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వర్ మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ రైల్వే పాస్‌లు ఇవ్వాలని కోరారు.అదేవిధంగా హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలన్నారు. నియోజకవర్గం, జిల్లా, మండల ప్రాంతాలలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల,స్థలాలు మంజూరు చేయాలన్నారు. అన్ని ప్రయివేట్ పాఠశాలలను కళాశాలలో 50 శాతం సబ్సిడీపై జర్నలిస్టుల పిల్లలకు విద్యను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డీఎస్.రాజు, దేవరంరాంరెడ్డి, బి.శ్రీనివాసచారి, గీత,రామనాథం, ఇట్టిమల్ల రామకృష్ణ, బాచిమంచి చంద్రశేఖర్, చిట్టిపోతులరమేశ్, కె.అంజయ్య, బండి నాగేందర్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కేంద్రంలోని మార్కెట్ యార్డు సమీపంలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐజేయూ జిల్లా కార్యదర్శి బైరబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేసి కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ మండల నాయకులు ఎస్‌కె.చాంద్‌పాషా, చిలుకల ప్రకాష్‌యాదవ్, ఉడుగుసుధాకర్,ఫత్తేపురం విజయ్ పాల్గొన్నారు.

కోదాడరూరల్: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో మహాత్మాగాంధీ విగ్రహం ముందు జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు.ధర్నా అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ వారందరికీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అలాగే వారిపై అక్రమ కేసులను పెట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గింజల అప్పిరెడ్డి సలిగంటి మురళి, పల్లపు శ్రీనివాస్,దశరథరెడ్డి, బాదే రాము, కోటా రాంబాబు,పడిశాల నాగరాజు, మోహన్, సలిగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ జీవితం రాబోయే తరాలకు ఆదర్శం

నవతెలంగాణ-చిలుకూరు

గాంధీజీ జీవితం రాబోవు తరాలకు ఆదర్శమని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య,తహసీల్దార్ సందె, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు పాల్గొన్నారు

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్ళ గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి నిర్వహించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ నర్సింహారాజు, మాజీ సర్పంచ్ కోలాహలం కృష్ణంరాజు, మెడికల్ ఆఫీసర్ కల్యాణి,ఏఎన్ఎం చంద్రకళ, వార్డు సభ్యులు బైరి నాగయ్య,కాటాల జ్యోతి లింగరాజు ,కొత్తూరు వెంకన్న, పాత కోటినాగయ్య, కుక్కలరమణ సైదులు, బీఆర్ఎస్ నాయకులు కుర్రి కాశయ్య, బొమ్మకంటి బాలనాగయ్య లక్ష్మణరాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు : మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సూర్యాపేట ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు మండలంలోని పేద విద్యార్థిని గజ్జి చైతన్య విద్యాఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల గౌరవఅధ్యక్షులు గుండా భిక్షపతి, అధ్యక్షులు యాదఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి జనంపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి గజవెల్లి నర్సింహారావు, మాజీ కోశాధికారి ఊటుకూరు సైదయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంతప్రకాష్, యాదా బాలయ్య, ధనుంజయ, శ్రీను, వరగాని సత్యనారాయణ, వెంపటి వెంకటేశ్వర్లు,పొలిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్త లక్ష్మణ్, సాముల శేఖర్, గజ్జిసైదులు, కందిబండ శ్రీను, గజవెల్లి శ్రీను, వెంకటేశ్వర్లు, కూనా మల్లయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు కన్యకా పరమేశ్వరి భవనం నుండి గాంధీ పార్క్ వరకు ఊరేగింపుగా వెళ్లి గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు నాయకులు గెల్లి అప్పారావు, పొడుపు నూరిశేఖర్, జిల్లా అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు,దాస నాగేశ్వర్‌రావు,మట్టపల్లి వెంకట నారాయణ,ఉప్పల రమేష్,గుండా రమేశ్, గోరుగంటి మట్టయ్య, ఈగ కోటేశ్వరరావు, గెల్లి విద్యాసాగర్, ఉప్పల భాస్కరరావు, నీరుమల్ల నర్సింహారావు, చిరంజీవి, పారేపల్లి సత్యనారాయణ, రేపాల వెంకన్న, నాగేశ్వరరావు, కృష్ణ, రామ్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : గాంధీ జ యంతి సందర్భంగా స్వతంత్ర సమరయోధులను సన్మానించారు.నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి,పాఠశాల హెచ్ఎం డీసీ బట్టుమధు, స్వాతంత్ర్య సమరయోధులు పోరెడ్డి చిన్న జాన్‌రెడ్డి సతీమణి వెంకటమ్మ, పోరెడ్డి బుచ్చిరెడ్డి సతీమణి కాంతమ్మలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి కోశాధికారి ఎల్.రామకృష్ణ, జెడ్ సి వై సత్యనారాయణ రెడ్డి,పూర్వ అధ్యక్షులు కె.సీతారాంరెడ్డి, పి.శ్రీరామ్‌రెడ్డి, సుంకర



పాలకవీడులో..

క్రాంతికుమార్,కె.శ్రీనివాసరావు,సభ్యులు రాచకొండ రామన్న,కె.సూర్యనారాయణరెడ్డి, జి.రంగా౯ ండ్డి, రంగారెడ్డి, చిత్రం.విశ్వనాథం పాల్గొన్నారు. అదేవిధంగా నేరేడుచర్ల వాసవి, వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి ల జయంతి నిర్వహించారు.స్థానిక ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు వాసవీ వనితా క్లబ్‌ల అధ్యక్షులు కొత్తా లక్ష్మణ్ , వీరవల్లి శ్రీలతా కోటేశ్వరరావు లతో పాటు పలువురు ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు , రాజకీయ నేతలు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు చీరలు, దోవతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్‌రావు, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గజ్జల కోటేశ్వరరావు, వనితా క్లబ్ కోశాధికారి యీగా భాగ్యలక్ష్మి , వివిధ పార్టీల నాయకులు కొణతం చిన్న వెంకటరెడ్డి, కొణతం సత్యనారాయణ రెడ్డి, పాల్వాయి రమేష్, బాలా వెంకటేశ్వర్లు, యామిని వీరయ్య, కొణతం సీతారాం రెడ్డి, వాసవి క్లబ్ సభ్యులు కందిబండ శ్రీనివాసరావు, మురారి శెట్టి రమేష్ , పీవీటి ఉప్పలకృపాకర్, ఊటుకూరు నటరాజ్, చిత్తనూరు సత్యనారాయణ, తడకమళ్ళ పరమేశం, గరిణె ప్రసాద్,పోతుగంటిసత్యం, వజ్రపు పెదవెంకటేశ్వర్లు, వాసు పాల్గొన్నారు.

మునగాల : మండలకేంద్రంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పలువురు పూల మాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి,ఎంపీపీ ఎలకా బిందు నరేందర్‌రెడ్డి, మునగాల సర్పంచ్ చించకాయల ఉపేందర్, మునగాల సింగిల్‌విండో చైర్మెన్ కందిబండ సత్య నారాయణ,కాపర్తి మణికంఠకుమార్,పెనుగొండ వెంకట దుర్గాప్రసాద్, చక్కాకిషోర్,అర్వపల్లి రామారావు ,పాల్గొన్నారు.

తిరుమలగిరి: మున్సిపల్ కేంద్రంలోని పలు కార్యాలయాల్లో గాంధీ జయంతి నిర్వహించారు. తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, కమిషనర్ దండు శ్రీనివాస్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ గాంధీ విగ్రహానికి పూలమాలలేసి ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్, గిలకత్తుల ప్రియలతా రామగౌడ్, ఫతేపురం సరిత నాగార్జున, కుదురుపాక శ్రీలత రాములు, కో ఆప్షన్ సభ్యులు పాషా,మాజీ ఎంపీపీ సతీష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేందర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.అదేవిధంగా అనునిత్యం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిశుభ్రతకు, హరితహారానికి పాటుపడే సిబ్బందికి వస్త్ర పంపిణీ చేయడం హర్షనీయమని జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు.రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని దాత రిటైర్డ్ పీడీ రెహమాన్‌అలీ సహకారంతో గొట్టిపర్తి సుదర్శన్‌రావు అధ్యక్షతన సంఘం భవనంలో పారిశుధ్య కార్మికులను వస్త్రాలను పంపిణీ చేశారు.అనంతరం ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు కందుకూరు లక్ష్మయ్య, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖదీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణ్‌ను పూలమాలలేసి, శాలువాతో దాత సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సారంగుల నర్సయ్య, కొడకండ్ల మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి విఠల్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మందడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి బన్వరి నర్సయ్య, అసోసియేట్ అధ్యక్షులు మద్దూరి రాములు, ఉపాధ్యక్షులు వంగాల నర్సయ్య, సంకేపల్లి సత్తిరెడ్డి, దామోదర్‌రెడ్డి, కొమురెల్లి, రాంరెడ్డి, జి.వెంకటేశ్వర్‌రావు, కుమారస్వామి,౯ ఽ.రాములు పాల్గొన్నారు.



మునగాలలో..

నూతనకల్: మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.నివాళులర్పించిన వారిలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఇందిర, తదితరులు ఉన్నారు.

అర్వపల్లి: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జయంతి నిర్వహించారు.గాంధీ చిత్రపటానికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్‌కుమార్,సూపర్డెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ రాజు,ఏపీఓ ఉపేందర్, టీఏలు యాదమ్మ, దీపికి, సిబ్బంది పాల్గొన్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ బైరబోయిన సునీత రామ లింగయ్య నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగయ్య, దావులగోపాల్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నెమ్మది భిక్షం గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ వెన్నె సీతారాంరెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, ఎంపీటీసీ పవన్, ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏపీఓ రవి, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ వావిల్ల రమేశ్, నాయకులు ఇంద్రసేనా రావు, గంగారపు శ్రీను, బొల్లెద్దు వినోద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు


నల్లగొండకలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బ్రిటిష్ తెల్ల దొరల పాలన నుండి అహింసా యుత పద్ధతిలో దేశంకు స్వాతంత్ర్యం తీసుకు వచ్చారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం 154 వ గాంధీ జయంతి సందర్భంగా రామగిరి గాంధీ పార్క్‌లోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అర్‌వీ.కర్ణన్‌తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ సుంకరి మల్లేష్‌గౌడ్, యమా కవిత, మలే శరణ్యారెడ్డి, బషీర్, మున్సిపల్ కమిషనర్ రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కార్యాలయంలో...

మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మహాత్మా గాంది చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్దే సుమన్,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీలో...

జిల్లా పరిషత్ కార్యాలయంలో మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోజెడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ కాంతమ్మ, ఈఈలు తిరుపతయ్య, భూమయ్య, ముజుబుద్దిన్, నాగయ్య పంచాయతీరాజ్ మినిస్టర్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు, 4వ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమేశ్ జడ్పీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో...

జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ కే.హనుమంతరావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్‌బీ సిఐ సూర్య నాయక్, ఆర్‌ఐలు సంతోష్, హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

టీఎన్‌జీఓఎస్ ఆధ్వర్యంలో...

టీఎన్జీఓఎస్ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో గల గాంధీ విగ్రహానికి టీఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్‌కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓఎస్ జిల్లా కార్యదర్శి కంచనపల్లి కిరణ్ కుమార్, కోశాధికారి మేడి జయరావు, పట్టణ అధ్యక్షుడు ఆకునూరి లక్ష్మయ్య, కొండమల్లేపల్లి అధ్యక్షుడు కత్తుల మనోజ్ ప్రదీప్, ఉపాధ్యక్షులు డీ. యాదయ్య, సహాయ కార్యదర్శి, పశుసంవర్ధక శాఖ ఎంప్లాయిస్ అధ్యక్షులు డీ. సైదులు నాయక్, పట్టణ కోశాధికారి భీమనపల్లి దుర్గా, జిల్లా సహాయ కార్యదర్శి వీ.భాస్కర్, విద్యాశాఖ ఎంప్లాయిస్ కార్యదర్శి శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మహాత్మాగాంధీ అడుగుజాడల్లో మనమంతా నడవటమే మనం మహాత్ముడి కి ఇచ్చే ఘనమైన నివాళి అని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం పట్టణంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, బి ఆర్ ఎస్ నాయకులు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, టిపిసిసి ప్రతినిధి నకిరేకంటి ఏసు పాదం, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు గాజుల సుకన్య, బ్రహ్మదేవుర రమేష్, అబ్దుల్ మజీద్, రియాజ్ ఖాన్, ఎండి యూసుఫ్, దికొండ ధనమ్మ పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : శాంతి అహింసా మార్గాల్లో అవిశ్రాంత పోరాటం చేసి నిద్రాణమై ఉన్న స్వరాజ కాంక్షను తట్టి లేపిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఎంజీయూ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి అన్నారు.


మిర్యాలగూడ

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో మహాత్ముని విగ్రహానికి పూలమాలవేసి ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దోమల రమేష్, మురళి, రామకృష్ణ ఆనంద్, శ్రీనివాసరెడ్డి, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

అహింసా, సహనం ,శాంతి ఆయుధాలతో బ్రిటిష్ వారిని దేశాన్ని నుంచి వెళ్ళగొట్టిన మహాత్మా గాంధీ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శ్రీనివాసరెడ్డి, ఎల్లారెడ్డి గూడెం ఉపసర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి, పట్టణఅధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ ఐయిత రాజు యాదయ్య నాయకులు యానాల రాంరెడ్డి దూదిమెట్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: మహాత్మా గాంధీ చూపిన బాటలోని అందరు నడవాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సాగర్ రోడ్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. మిల్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీభవన్లో డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, మున్సిపల్ ఫ్లో లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి చిమాటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్డీవో, తాసిల్దార్,ఎంపీడీఓ, డిఎస్పీ, పోలీస్ స్టేషన్, ఆయా ప్రభుత్వ కార్యాలయంలో గాంధీ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయ సింహ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్,వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, సిపిఎం నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రాగిరెడ్డి మంగా రెడ్డి, రవినాయక్, నూకలు వేణుగోపాల్ రెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాయకులు,మిల్లర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : జాతిపిత మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం నాంపల్లి మండల కేంద్ర గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ కుంభం విజయ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సయ్యద్ బాబా, ఉప సర్పంచ్ ఎస్‌కే.అస్రాబి చాంద్ పాషా, వార్డు సభ్యులు కర్నాటి మహాత్మ, గాదెపాక వేలాద్రి, కో ఆప్షన్ సభ్యులు నాంపల్లి హనుమంతు, మాజీ ఉప సర్పంచ్ ఎదుళ్ళరాములు, పంగ కొండయ్య, గుండెబోయిన సత్తయ్య, కోరే కిషన్, నాంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలింక గురుపాదం, ఉపాధ్యక్షులు కోరె మురళి, త్రివేణి సంగమం సోషల్ వర్క్స్ సొసైటీ అధ్యక్షులు ఈద శేఖర్, గాదెపాక రమేష్, పన్నాల మల్లయ్య, కామిశెట్టి యాదయ్య, శ్రీకాంత్, ఏఎన్ఎం గాదెపాక పుష్ప శ్రీరాములు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో కనకదుర్గ సెంటర్లో సోమవారం మహాత్మా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, నాయకులు పోకల యేసు రత్నం, బోడ శ్రీనివాస్, మేడిశెట్టి ఉమా శంకర్ ,గాలి యాదయ్య, గుడిపాటి లక్ష్మీనరసింహ, ఎడ్ల మహాలింగం, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహెూన్నతమైన వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి ,మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి , కౌన్సిలర్లు కో ఆప్షన్ నెంబర్లు ,మాజీ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ ఎంప్లాయిస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : జాతిపిత మహాత్మా గాంధీ ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేశారు. ఈ కార్యక్రమంలో, నాదిరి శ్రీశైలం, మాజీ ఎంపిటిసి సోమప్ప, మాజీ సర్పంచ్ బజారు,గౌని జంగయ్య, మంచి వార్డ్ నెంబర్లు పోలముని లక్ష్మయ్య, బిజెపి జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య, కురుమేటి డాన్ శీను, పులికంటి యాదగిరి, కొండ్రెడ్డి రాములు, తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్, జడ్పిటిసి కర్నాటి వెంకటేశం, కౌన్సిలర్ కోడి వెంకన్న అన్నపర్తి శేఖర్ కోండ్రిటి యాదయ్య, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పాటల వెంకన్న, గుర్రం వెంకటరెడ్డి, ఎంపీడీవో యాకోబు నాయక్ ఎత్తపు మధుసూదన్ రావు, ఉజ్జిని అనిల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

మహాత్మా గాంధీ 154వ జయంతిని చండూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, ఎస్సీ సెల్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు ఇరిగి శంకర్,బీసీ సెల్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు గండూరి నరసింహ ముదిరాజ్,లి మున్సిపల్ సీనియర్ నాయకులు ఎరుకల శ్రీనివాస్, ఇడికుడ నరేందర్, గుంటి మధు, కల్లెట్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు,వివిధ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జే వెంకటేశ్వరరావు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో 154 వ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కురుపయ్య, వైసీపీ పాదురు గోవర్ధన శశిధర్ రెడ్డి, ఎంపీటీసీ చల్లబట్ల చైతన్య ప్రణీత్ రెడ్డి, ఎంపీడీవో సంగీత, నరసింహ , ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ,అన్ని గ్రామపంచాయతీలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి 154వ జయంతి వేడుకల్లో నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బాలాజీ నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫారం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి,కార్యదర్శి కత్తి వాసుదేవ రెడ్డి, ఉప సర్పంచ్ కేశ బోయిన కొండలు, ఎంపీటీసీ పేర్ల లింగయ్య, ఏఎంసీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, గుండా సీతారామయ్య, సిగపట్ల హరీష్, నల్ల గొడుగు సైదయ్య, వీరబోయిన వలి రాజు, కొండ సోవడయ్య తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : జాతిపిత మాత్మ గాంధీ జయంతి వేడుకలను కేతేపల్లి మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ,వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బయ్య ముత్తయ్య ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేస నివాళులర్పించారు.ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీందర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యూసుఫ్ జానీ,వట్టే అంతయ్య , రాములు , ప్రశాంత్ , పల్లె గురవయ్య ,శ్రీనివాసులు అబ్రహం , యం.డి యూసుఫ్ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులకు సంక్షేమ పథకాలు అందివ్వాలని బైక్ ర్యాలీ

నవతెలంగాణ-వేములపల్లి

ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలని, వారికి సంక్షేమ పథకాలు అందివాలంటూ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని రావులపెంట గ్రామం నుండి మిర్యాలగూడకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. పాలకులు మారిన ముదిరాజుల బతుకులు మారడం లేదని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ముదిరాజులను బీసీ ఎ లో చేర్చాలని పోరాటాలు చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. ముదిరాజులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారని, రెక్కాడితే డొక్కాడాదని వారికి సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని అన్నారు. గృహ లక్ష్మి, బీసీ బందు, మత్స్య కార్మికులకు వాహనాలు ,వలలు అందివ్వాలని, కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుల రమేష్, యాట సైదులు, మద్దెబోయిన నారాయణ ,ఉత్తర్ల వెంకన్న, చీమల వెంకన్న, పిట్టల శ్రీనివాస్, మల్లం లక్ష్మి, పశుల వెంకన్న, చీమల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వీడీఎస్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ ప్రారంభం

నవతెలంగాణ-దేవరకొండ

గాంధీజయంతి సందర్భంగా కొల్ముంతల్ పహాడ్ ఎక్స్ రోడ్ సమీపంలో విలేజ్ డెవలప్ మెంట్ సొసైట అధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా సోమవారం మహిళలకు ఉచిత కుట్టు శిక్షణా శిబిరాన్ని స్థానిక సర్పంచ్ ఆర్.రవి నాయక్ ప్రారంభించారు. మూడు నెలల శిక్షణా కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీడీఎస్ ప్రతినిధులు సిహెచ్. ప్రవీణ్, ఎల్. భాష తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పున్నా లింగమయ్య రాజీనామా

నవతెలంగాణ-డిండి

కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న వర్గ రాజకీయాలకు విసిగి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ డిండి మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పున్న లింగమయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకుల వ్యవహారంపై విసుగెత్తి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు

రూ.10వేల ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని చల్లవానికుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వరికుప్పల కృష్ణయ్య తల్లిదండ్రులైన వరికుప్పల నరసింహ, ఇద్దమ్మ ఇటీవల రెండు రోజుల వ్యవధిలోనే అనారోగ్యంతో ఇద్దరు మరణించారు. విషయం తెలుసుకున్న నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి కృష్ణయ్యను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపోతూ దేవేంద్ర సత్యనారాయణ, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు సపవత్ సర్దార్, రాపోతు ముత్యాలు, గ్రామ శాఖ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన శ్రీరామోజు వెంకటయ్య కూతురు శ్రీరామ జ్యోతి అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ చికిత్స జరుగుతుండగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1,50,000 ఎల్ఓసి చెక్కు మంజూరు చేయించారు. ఈ చెక్కును సోమవారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, జగిని బిక్షంరెడ్డి, కోనేటి కృష్ణ, జిట్ట బొందయ్య, రుద్రవరం యాదయ్య, దాసరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరబ్రహ్మం షుగర్, డయాబెటిస్ పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, జోన్ చైర్మన్ రావిరాల అశోకు, డిస్టిక్ కమిటీ చైర్మెన్‌లు బొల్లం శోభా కృష్ణమూర్తి, డి. సూర్య కుమార్, రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు సూర్యచంద్రరావు, ప్రధాన కార్యదర్శి అండెం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి, పూర్వ అధ్యక్షులు తక్కెళ్ళపల్లి ప్రభాకరరావు పాల్గొన్నారు.

దోషులను గుర్తించి కఠినంగా శిక్షించండి

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మండలాపురం ఆరెగూడెం పొలిమేరలో ఉన్న మారెమ్మ గుడిలోని విగ్రహాన్ని ధ్వంసం చేసిన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం దేవాలయ ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వరుస హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ఫర్ యు ఫౌండర్ పొడిశెట్టి శంకర్ గౌడ్, ఇరు గ్రామాల సర్పంచులు గుడుగుంట్ల లక్ష్మమ్మ శంభయ్య, పూజర్ల ఆదిలక్ష్మి రాజు, స్థానికులు టి మహేష్, సోమయ్య, జి సాయన్న, టి రామ్ రెడ్డి, వి సైదులు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీటీసీ

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని మేటిచందాపురం గ్రామ పంచాయతిలో ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్ సోమవారం 20 లక్షల రూపాయల ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లపంగి బిక్షం, ఐతగోని మారయ్య, పదం రవి,కుంభం జంగారెడ్డి, లపంగి దశరథ,యాదయ్య,పదం సత్తయ్య, ఊరిపక్క చంద్రయ్య,గుల్లి యాదయ్య,గ్రామ పెద్దలు పాల్గొన్నారు

మేలు రకం వంగడాలతో అధిక దిగుబడులు

నవతెలంగాణ-కేతెపల్లి

మేలు రకం వంగడాలతో అధిక దిగబడులు పొందవచ్చని నూజివీడు సీడు మేనేజర్ సైదులు అన్నారు. కేతేపల్లిలో రైతులు పండిస్తున్న పత్తి చేలలో సోమవారం రైతులకు నూజివీడు విత్తనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా సైదులు మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతిలో మేలు రకం వంగడాలను సాగు చేసినట్లయితే రైతులు అధిక దిగబడులు పొంది ఆర్థికంగా బలపడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేతపల్లి ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్న యాదవ్, పెద్దపల్లి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్, వెంకటేశ్వర గౌడ్ ఓనర్ బుర్రి అశోక్ రెడ్డి మార్కెటింగ్ ఆఫీసర్ చెవుగోని నాగయ్య రైతు బీరం రాఘవరెడ్డి పలువురు రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా కోసం అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడను జిల్లా చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి సభ్యులు సోమవారం గాంధీ విగ్రహం ముందు అర్ధనగ్నంగా ప్రదర్శన నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం చొక్కాలు ఇప్పి నిరసన తెలిపారు. ప్రభుత్వం తక్షణం స్పందించి అన్ని అర్హతలు వున్న మిర్యాలగూడను జిల్లాగా చేయాలని వారు కోరారు. జిల్లాగా ప్రకటించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేగొండి మురళీ యాదవ్, దాసరాజు జయరాజు, అంజయ్య,ఉషా నాయక్,జోసెఫ్ తదితులు పాల్గొన్నారు.

ఓల్టేజ్ సమస్యను పరిష్కరించండి

నవతెలంగాణ-నాంపల్లి



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గత కొన్ని నెలలుగా నెలకొన్న కరెంట్ ఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలని పలువురు కాలనీవాసులు అధికారులను సోషల్ మీడియా వేదికగా వేడుకుంటున్నారు. కాలనీలో గత కొన్ని నెలలుగా కరెంటులో వోల్టేజీ వస్తూ ఉండటంతో గృహాలలో ఫ్యాన్లు తిరగక ఉక్కపోతుతో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాత్రివేళ లైట్లు కూడా సరిగా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం

డీ.శివ ప్రసాద్‌రెడ్డి (ఎలక్ట్రిసిటీ ఏఈ)

ఎస్సీ కాలనీలో సింగిల్ ఫేస్ లైన్ ఉండటం వలన లో వోల్టేజ్ సమస్య వస్తుంది. ఈ విషయం గురించి కాలనీలో తిరిగి పరిశీలించాం. వారం రోజుల్లో త్రీఫేస్ లైన్ వేయించి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు.

ఆధార్‌తో తప్పని తిప్పలు

ఆధార్ కార్డు అప్డేషన్ కు 150 రూపాయలు..

టోకెన్ కు 20 రూపాయలు.

మీసేవ నిర్వాహకుల ఆగడాలు ఇంత అంత కావు...

నవతెలంగాణ-చింతపల్లి

ఆధార్ ఆధార్ కేంద్రాల వద్ద ఎంతోమంది ప్రజలు ఆధార్ కార్డు అప్డేట్ గురించి గంటల తరబడి లైన్లో నిలుస్తున్నారని అయినా వారికి టోకెన్ రాక వెనిదిరిగి మారుమూల గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు వితంతువులు, వికలాంగులు మరియు చిన్న పిల్లలు వేను తిరుగుతున్నారు. ఆధార్ అప్డేట్ చేయాలంటే 150 రూపాయలు చెల్లించాలంటూ మీసేవ నిర్వాహకులు అంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆధార్ అప్డేట్ చేయించుకోవాలని చెప్తున్నప్పటికీ ప్రభుత్వమే స్వయాన వచ్చి అన్ని గ్రామ పంచాయతీలో స్వచ్ఛందంగా చేయాలని వారు కోరుతున్నారు. ఆధార్ అప్డేట్ కోసం వచ్చిన ప్రజలు గంటల తరబడి లైన్లో నిలబడలేక కళ్ళు తిరిగి పడిపోయే పరిస్థితి నెలకొందని వారు అంటున్నారు.. ఆధార్ అప్డేట్ కోసం చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు పైన ఒకే మీసేవ సెంటర్లో ఆధార్ సెంటర్ ఉన్నప్పటికీ దేవరకొండ షేర్ పల్లి తండా, వెంకటం పేట, చింతపల్లి ,నసర్లపల్లి ,కురుమపల్లి, మాడుగుల ,ఆర్కపల్లి, సాయి రెడ్డిగూడెం, చాకలిచెరిపల్లి,క్రిష్టరం పల్లి ,పీకే మల్లెపల్లి మల్లెపల్లి మరియు తండాలలో నుండి ఎంతోమంది ఆధార్ అప్డేట్ కోసం వచ్చి వెనిదిరిగిపోవడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. ఇట్టి ఆధార్ సెంటర్ లను మరికొన్ని పెంచి అత్యధిక రుసుము వసూలు చేస్తున్న మీసేవ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎన్ఎస్‌యూఐ నేతల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నల్గొండ జిల్లా కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో మహాత్మగాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు సర్దార్ నాయక్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటారని నెపంతో ముందస్తుగాపోలీస్‌లు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంజి యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ మాజీ అధ్యక్షులు నరేందర్ వర్మ, సర్దార్ రాజన్న, పరమేశ్వర్,కిరణ్ ,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

నవతెలంగాణ-మర్రిగూడ

దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపుమేరకు సోమవారం మండల జర్నలిస్టులు భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



నల్లగొండ కలెక్టరేట్

'బీఎస్పీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణానికి ఐటి శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనలు సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ చేస్తున్న పోరాటాలను చూసి బీఆర్ఎస్ ప్రభుత్వం భయపడి బీఎస్పీ నాయకులను అరెస్టు చేయడాన్ని జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ వంటేపాక యాదగిరి, జిల్లా బీవీఎఫ్ కన్వీనర్ పెరిక అభిలాష్, జిల్లా మైనార్టీ కన్వీనర్ చాంద్ పాషా, నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వినోదచారి ఖండించారు. సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. బీఎస్పీ నాయకులను కార్యకర్తలను అరెస్టులతో అడ్డుకోవడం హేయమైన చర్యని అని తెలిపారు. అంతిమంగా బహుజన్ సమాజ్ పార్టీని ఎదుగుదలను చూసి కేసీఆర్ ప్రభుత్వం భయపడి అక్రమ అరెస్టులకు తెరలేపిందని ఆరోపించారు.

నార్కట్‌పల్లి : మంత్రి కేటిఆర్ నల్లగొండ జిల్లా పర్యటన సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు చెర్కుపల్లి శాంతి కుమార్‌ని సోమవారం పోలిసులు ముందస్తుగా అరెస్ట్ చేసి సొంత పోచికత్తుపై వదిలిపెట్టారు. అరెస్టు అయినా వారిలో బహుజన్ సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చిరుమర్తి ఆంజనేయులు,చెర్కుపల్లి చందులు ఉన్నారు.

జిల్లా ఏర్పాటు ఉద్యమం ఉధృతం..

పలు సంఘాల మద్దతు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఉద్యమం ఉధృతం అవుతోంది. మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో మిర్యాలగూడలోని ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన నిరవధిక నిరాహార దీక్ష సోమవారం రెండవ రోజుకు చేరుకుంది. దీక్షలను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్, సంతోష్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు ఉద్యమానికి పూర్తి మద్దతు సంఘీభావం తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, సంఘం బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ నాయక్, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాడుగుల శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు జోసెఫ్,బాబురావు,చింత మధు, దాశరాజు జయరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారు

రెండవరోజు రిలే నిరాహార దీక్షలో మాల మాల మహానాడు మహిళ రాష్ట అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీ యాదవ్,బంటు కవిత, దానావత్ ఉషా నాయక్, దశరథ్ నాయక్, గుడిపాటి కోటయ్య,తళ్ళ పల్లీ వినయ్, బంటు రమేష్, తదితరులు ఉన్నారు.

పలు సంఘాలు మద్దతు

రెండవ రోజు రిలే నిరాహారదీక్షలకు అరే కటిక సంఘం,బిసి సంఘం, లైట్ మోటార్ వెహికల్ అసోసియేషన్, డ్రగిస్ట్ అండ్ కేమిస్ట్రి అసోసియేషన్, పిఆర్టీయు తెలంగాణ,ఎంఆర్పిఎస్, మాల మహానాడు తదితర సంఘాలు సంఘీభావం మద్దతు తెలిపాయి. కార్యక్రమంలో రాజేష్,రమేష్, యదిలాల్,వెంకటేష్, జ్వాలా వెంకటేశ్వర్లు,రామకృష్ణ, గోవర్ధన్,గోప,చోటు, రాంబాబు నాయక్, మాడుపు శ్రీనివాస్,రాజు,దావీదు, రమేష్ మద్దతు పలికారు.

పలు కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని నసర్లపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలోమరణించిన సన్నాయిల శ్రీశైలం, హార్ట్ ఎటాక్ తో చనిపోయిన బొడ్డు శ్రీను కుటుంబాలను సోమవారం మాజీ ఎమ్మెల్యే నేనావతు బాలునాయక్ వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సిరాజ్ ఖాన్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజీ జెడ్పిటిసి హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలన లో రాష్ట్రం కరువు కాటకాలకు నెలవయింది

- కేసీఆర్ దత్తత తో నల్గొండ నగరం పునర్నిర్మాణం జరిగింది
- దళితులను కూడా మోసం చేసిన దరిద్రులు కొంగ్రెసోళ్ళు
- ఏబీసీడీ లు రాకపోయినా ఐటీ శాఖా మంత్రి గా కోమటిరెడ్డి కోతలు కోసిండు
- ప్రగతి నివేదన సభలో మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం కరువు కాటకాలకు నేలబైంది. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టింది. కెసిఆర్ విద్యార్థులతో నల్లగొండ పునర్ నిర్మాణం జరిగింది. అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన ప్రగతి నివేదన సభలో ఆయన మాట్లాడారు. ఈ మధ్యకాలంలో మిర్యాలగూడలో నన్నే గెలిపిస్తారని ఒకాయన అంటుండు.. వృద్ధ సింహ అయినా నాకే మేత వేసి గెలిపిస్తారని ఇంకో ఆయన అంటుండు.. హుజూర్నగర్ లో గడ్డం గీసుకోలేక ఉన్న నాకే అవకాశం ఇస్తారని ఇంకొక ఆయన అంటున్నాడని కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి జగదీశ్వర్ రెడ్డి విమర్శించారు. నల్లగొండ జిల్లా నుండి ఫ్లోరోసిస్ తరిమినందుకు, ఆకలి చావులను నిర్మూలించినందుకా లేక నాగార్జునసాగర్ పక్కనే ఉన్న



మంచినీళ్ల ఇవ్వనందుకా, లేదా హుజూర్నగర్ లో కాలువ ఉన్న వరుసగా ఏడు సంవత్సరాలు 14 పంటలకు నీళ్ల ఇవ్వనందుకు ప్రజలు మిమ్మల్ని రమ్మని పిలుస్తున్నారా అని ఎద్దేవ చేశారు. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ జిల్లా అన్నం పెట్టే జిల్లాగా ఉందని, రైస్ మిల్లులకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని అలాంటి జిల్లాను కాంగ్రెస్ నాయకులు నాశనం చేశారని మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరుసగా ఐదు సంవత్సరాలుగా 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దేశానికి అందించి అన్నపూర్ణగా నల్లగొండ జిల్లా నిలిచిందని అన్నారు. నల్లగొండ పట్టణంలో ఒకప్పుడు కంప చెట్లు కనపడేవని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేసిన అభివృద్ధితో నేడు పట్టణం మొత్తం ఎక్కడ చూసినా పూలవనంగా అందంగా రూపుదిద్దుకుందన్నారు. దళిత నియోజకవర్గాలలో సీట్లు ఇప్పిస్తామని పైసలు తీసుకొని మోసం చేసిన దరిద్రులు కాంగ్రెస్ నాయకులని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి నాయకులను ప్రజలు ఎందుకు కావాలని కోరుకుంటారని పేర్కొన్నారు. సీట్లు ప్రకటించాక భాగోతాలు బయటపడతాయని ఈ సందర్భంగా అన్నారు.

కోమటిరెడ్డి వెంకటరెడ్డి వల్ల కాని పని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డితో అయినందుక అని అన్నారు. నల్లగొండ పట్టణంలో ఐటి హబ్ ను ఏర్పాటు చేసి నిరుద్యోగుల కలను సాకారం చేశారని భూపాల్ రెడ్డి ని కొనియాడారు.

తెలంగాణ వచ్చాక వరుసగా 18సార్లు పంటలకు నీళ్లిచ్చినం.ఏబీసీడీ లు రాకపోయినా ఐటీ శాఖా మంత్రి గా కోమటిరెడ్డి కోతలు కోసిండు.దొంగ సర్టిఫికెట్ లతో కాలం గడిపి పోయిండు.బిఆరెస్ ఎమ్మెల్యే లు, మంత్రులు రోజుకు 18గంటలు పనిచేస్తున్నారు.

ఐటి రంగంలో ప్రపంచ స్థాయి గుర్తింపు తెలంగాణకు వచ్చింది.భారత్ ను పరిపాలించే సత్తా కెసిఆర్, కేటీఆర్ లకు ఉందిఅన్నారు.

మీకు విశ్వాసం లేకపోయినా ప్రజలకు విశ్వాసం ఉందని నల్లగొండ ప్రజలు చైతన్యవంతులని ఆకలి, దప్పులను జిల్లా నుండి తరిమికొట్టిన కేసీఆర్ ను జిల్లా ప్రజల గుండెల్లో పెట్టుకుంటారని అన్నారు. కెసిఆర్ సైనికులుగా వచ్చిన 12 మంది ఎమ్మెల్యేలను మళ్లీ మళ్లీ గెలిపించి తీరుతారని అందులో సందేహమే లేదని స్పష్టం చేశారు.

మళ్లీ గులాబీ జెండా ఎగురవేయాలి...

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

నన్ను చేయి లేనోడని హేళన చేసిండు

బోరుణ ఏడ్చిన ఎమ్మెల్యే...

ఒక్కసారి అవకాశం ఇవ్వమని ప్రజలను అడిగితే అవకాశం ఇచ్చి నల్లగొండ గడ్డపై గులాబీ జెండాను ఎగరవేశారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం జిల్లాకు నిధులను ఇచ్చి అభివృద్ధి చేశారన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉద్దేశించి మాట్లాడుతూ చేయి లేనోడని అవమానం చేసిండు. ఒక్క చెయ్యితో ఏమైతది లక్ష ఓట్లతో గెలుస్తా అన్నాడు. అని గతంలోని విషయాలను గుర్తు చేసుకొని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సభలోనే బోరున ఏడ్చాడు. దీంతో సభా ప్రాంగణం ఒక్కసారిగా నిశ్శబ్దంగా మారిపోయింది. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ని ఓదార్చారు. తిరిగి మాట్లాడిన ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫైర్ అయ్యారు. చెయ్యి లేదంటే నియోజకవర్గ ప్రజలు మా చేతులతో చిత్తుచిత్తుగా వెంకటరెడ్డి ని ఓడ కొడతామని చెప్పి మరి ఒడగొట్టినట్లు తెలిపారు. నా చెయ్యి చిహ్నంగా గడియారం చౌరస్తాలో చేతివెంట ఎప్పుడు నీళ్ల ప్రవహిస్తూ ఉండే చేయిని ఏర్పాటు చేశాను. ఆ చేతి గుండా వచ్చే నీళ్లలాగే కెసిఆర్, కేటీఆర్ చేతుల మీదుగా నిధులు వచ్చి నల్లగొండ పట్టణ అభివృద్ధి జరిగిందన్నారు. నల్లగొండ పట్టణానికి మైకంతో వచ్చి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని బొమ్మలు పెట్టి, గుంతలు తోడితే అభివృద్ధి జరిగిందా అంటూ మాట్లాడుతున్నారని.. నల్లగొండ పట్టణంలో అభివృద్ధి జరిగిందో లేదో ప్రజలే తేల్చాలన్నారు. హిస్టారితిగా మాట్లాడుతున్న నాయకులను నల్లగొండకి తిరిగి రాకుండా తరిమికొట్టాలని, అవసరమైతే పాతాళానికి తొక్కి వేయాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నేడు చేసుకున్న శంకుస్థాపనల పనులు పూర్తి కావాలంటే రెండు సంవత్సరాల సమయం పడుతుందని ఆ పనుల కోసం, సేవకుడిగా మరొకసారి అవకాశం కల్పించాలని నల్లగొండ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి సీఎం కెసిఆర్ కు కానుకగా ఇస్తానన్నారు. 12 నియోజకవర్గాలలో 12 మంది ఎమ్మెల్యేలు ప్రజా సంక్షేమం కోసం పనులు చేస్తున్నారని మరొకరికి అవకాశం ఇస్తే ఉచిత కరెంటు తో పాటు అన్ని సంక్షేమ పథకాలు పోతాయని అన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్రంలో మరోసారి టిఆర్ఎస్ ను గెలిపించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లాలలో 12 మంది ఎమ్మెల్యేలను గెలిపించి గులాబీ జెండా ఎగరవేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

స్వాగతం పలికిన విద్యార్థులు....

ఐటీ మంత్రి కేటీ రామారావుకు విద్యార్థులు, కళాకారులుస్వాగతం పలికారు.. హైదరాబాద్ రోడ్డు నుండి క్లాక్ టవర్ వరకు పూలు చల్లి విద్యార్థులు స్వాగతం పలకగా, కోలాటాలు వేస్తూ కళాకారులు స్వాగతం పలికారు. దీంతో రోడ్లన్నీ పూలతో నిండిపోయాయి.

నల్లగొండ నియోజక వర్గ రోడ్ల అభివృద్ధికి తక్షణమే మరో 26 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. కంచర్ల భూపాల్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం పనిచేసే మనిషని చేయి లేదని అవహేళన చేసిన వ్యక్తులకు బుద్ధి వచ్చేలా వచ్చే ఎన్నికల్లో కంచర్ల భూపాల్ పాల్ రెడ్డిని 60 నుండి 70 వేల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

'ప్రజా పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం'

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటంలో సీపీఐ(ఎం) పోరాటం ఏనలేనిదని ఆ పార్టీ మండల కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యలు, ఇండ్ల స్థలాల సమస్యలు రెవెన్యూ భూ సమస్యలు స్థానిక సమస్యలపై సీపీఐ(ఎం) అనేక పోరాటాలు చేసి సమస్యలు పరిష్కరించిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలన్నింటిని అర్హులకు మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కో కన్వీనర్ జటావత్ రవినాయక్, మండల కమిటీ సభ్యులు నల్లబెల్లి జగదీష్ , జటావత్ రవీందర్, రమావత్ విజయ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రమావత్ రంగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-డిండి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గత 34 రోజులు సమ్మె చేస్తే, సమ్మె ఆపండి మీ సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రభుత్వం చెప్పగా జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో సమ్మె తాత్కాలికంగా వాయిదా వేసిన సమ్మెకే గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె . రెండు నెలలు గడిచినా కూడా వారి సమస్యలపై వణుకు చునుకు లేకుండా ప్రభుత్వం ఏం పట్టనట్టు వ్యవహరిస్తుందన్నారు. కార్మికుల కు కనీస వేతనం ఇవ్వాలని, భద్రత, హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాలన్నారు. మాకు బ్లౌజులు శానిటైజర్, సంవత్సరానికి రెండు జతలు బట్టలు, పిఎఫ్, సిఎస్ఐ, సౌకర్యాలు కల్పించాలని, ఇందులో భాగంగా ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు తెలిపారు.. సోమవారం డిండి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల దారుణాలు ఆయన పాల్గొని మాట్లాడారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జిల్లా నుండి గ్రామపంచాయతీ కార్మిక, జేఏసీ ,సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మండల అధ్యక్షులు బుశిపాక లింగమయ్య, సంఘం మండల అధ్యక్షులు రామావత్ జోహార్ లాల్, పరమేష్, రాములు, భారతి, సుజాత, అలివేలు, సునంద, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.



మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-డిండి

దేశంలో మీడియా రక్షణ చట్టం అమలు చేయాలని టియుడబ్ల్యూజే దేవరకొండ డివిజన్ ప్రధాన కార్యదర్శి చిర్ర వెంకటరెడ్డి అన్నారు. ఇండియన్ జనరల్ లిస్ట్ యూనియన్ ఇచ్చిన దేశవ్యాపిత పిలుపుమేరకు సోమవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హరులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పత్రికా విలేకరుల మండల అధ్యక్షులు మహమ్మద్ ఖయ్యూమ్, అవుట మల్లేష్, కాంపల్లి హుస్సేన్, కాసుల ఐలేష్ చారి, మూడవత్ పర్వతాలు, పేర్ల మహేష్, ఇమ్మడి చెన్నయ్య, లట్టుపల్లి శివ, వింజమూరి సత్యనారాయణ, ముడి శ్రీను, జరుపుల గణపతి, బల్మూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

నవతెలంగాణ-నాంపల్లి

పూర్వపు తాలూకా కేంద్రమైన నాంపల్లి ని ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని లేదంటే దేవరకొండ డివిజన్లోనే కొనసాగించాలని చండూరులో కల్పవద్దని అఖిలపక్షాలు, నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన సమితి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమం 19వ రోజుకు చేరిన సందర్భంగా మహమ్మదాపురం గ్రామ సర్పంచ్ మలిగిరెడ్డి చంద్రారెడ్డి రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు వచ్చి సోమవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువ కేంద్రం జాతీయ అధ్యక్షుడు గాలెంక గురుపాదం, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాదేపాక వేలాద్రి, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, గాదేపాక సంజీవ, నాగరాజు, యాదవ సంఘం మండల శాఖ కన్వీనర్ పన్నాల మల్లయ్య యాదవ్, రెడ్డిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.